ఆపరేషన్ సిందూర్‌తో భారత్‌కు ప్రత్యేక గుర్తింపు

ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న వారికి గుణపాఠం చెప్పాం

- ఎంపీ సీఎం రమేశ్
- అనకాపల్లిలో భారీఎత్తున తిరంగా యాత్ర
- పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు, కూటమి నాయకులు



తిరంగా యాత్రలో మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు, కూటమి నేతలు


సభలో మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర. వేదికపై ఎంపీ సీఎం రమేశ్, మంత్రి వంగలపూడి అనిత, ఎమ్మెల్యేలు బండారు, పంచకర్ల, సుందరపు, రాజా, టీడీపీ జిల్లా అధ్యక్షుడు తాతయ్యబాబు

కొత్తూరు, మే 22 (ఆంధ్రజ్యోతి): ఉగ్రవాదాన్ని పెంచిపోషిస్తున్న పాకిస్థాన్‌పై నిర్వహించిన 'ఆపరేషన్ సిందూర్' విజయంతో భారతదేశానికి ప్రపంచ దేశాల్లో ప్రత్యేక గుర్తింపు వచ్చిందని ఎంపీ సీఎం రమేశ్ అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయానికి సంఘీభావంగా గురువారం అనకాపల్లిలో తిరంగా యాత్ర నిర్వహించారు. ఎంపీతోపాటు జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొల్లు రవీంద్ర, రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ముఖ్యఅతిథులుగా హాజరై రింగురోడ్డు వద్ద యాత్రను ప్రారంభించారు. జాతీయ పతాకాలు చేతబూని 'భారత్ మాతాకీ జై' అంటూ నినాదాలు చేస్తూ పెరుగుబజారు మీదుగా నెహ్రూ చౌక్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఇక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులు జరిపి పలువురి ప్రాణాలు తీశారని, పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులను మట్టుబెట్టడానికి కేంద్రం 'ఆపరేషన్ సిందూర్' నిర్వహించి ఆ దేశ భూభాగంలోని ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసిందని అన్నారు. భారతదేశం సత్తా ఏమిటో ప్రపంచానికి చాటిచెప్పిందని పేర్కొన్నారు. తీవ్రవాదులను అంతం చేసే వరకు ఆపరేషన్ సిందూర్ ఆగదన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో బలోపేతం అవుతున్న భారతదేశంతో ... మిగతా 8వ పేజీలో


అనకాపల్లి గవరపాలెం ఆలయంలో అభయాంజనేయస్వామిని పూలమాలలు, తమలపాకులతో అలంకరించిన దృశ్యం

భక్తి శ్రద్ధలతో హనుమాన్ జయంతి

హనుమాన్ జయంతి వేడుకలను గురువారం ఆంజనేయస్వామి ఆలయాల్లో భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆంజనేయస్వామిని పూలమాలలు, తమలపాకులతో అలంకరించి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో ఆలయాలకు తరలివెళ్లి అంజనీపుత్రుడుని దర్శించుకుని పూజలు చేశారు. పలు ఆలయాల వద్ద ప్రసాదాల పంపిణీ, మధ్యాహ్నం అన్నసంతర్పణ చేశారు. కొన్నిచోట్ల సాయంత్రం ఆంజనేయస్వామి ఊరేగింపు నిర్వహించారు.

రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు

అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు

- జనరంజకంగా కూటమి పాలన
- జిల్లాస్థాయి మినీ మహానాడులో ఇన్‌చార్జి మంత్రి కొల్లు రవీంద్ర
- వైసీపీ పాలనలో రాష్ట్రం అధోగతిపాలైందని ధ్వజం
- జగన్‌కు జనమే సినిమా చూపిస్తారని హోం మంత్రి అనిత ఎద్దేవా
- విజయవంతమైన మినీమహానాడు


మినీ మహానాడు వేదికపై మంత్రులు కొల్లు రవీంద్ర, వంగలపూడి అనిత, బత్తుల తాతయ్యబాబు, బండారు సత్యనారాయణమూర్తి, పప్పల చలపతిరావు, ప్రగడ నాగేశ్వరరావు, బుద్ద నాగజగదీశ్, కోట్ని బాలాజీ, పీవీజీ కుమార్, మళ్ల సురేంద్ర, కాశినాయుడు, తదితరులు


సభలో మాట్లాడుతున్న మంత్రి అనిత


ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న మంత్రులు అనిత, రవీంద్ర

ఎస్.రాయవరం, మే 22 (ఆంధ్రజ్యోతి): కూటమి పాలనలో రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందడంతోపాటు అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మండలంలోని అడ్డరోడ్డు జంక్షన్‌లో గురువారం నిర్వహించిన తెలుగుదేశం పార్టీ జిల్లాస్థాయి మినీ మహానాడుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తొలుత పార్టీ జెండాను ఆవిష్కరించి, జ్యోతి ప్రజ్వలన చేశారు. వేదికపై ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మంత్రి రవీంద్ర మాట్లాడుతూ, వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని, జగన్ ఈ రాష్ట్రానికి పట్టిన శని అని ధ్వజమెత్తారు. గత వైసీపీ ప్రభుత్వం చేసిన దుర్మార్గాల వల్ల రాష్ట్ర ప్రజలు ఎంతో నష్టపోయారని అన్నారు. వైసీపీ అక్రమాలు, అవినీతి, దోపిడీ, అరాచకాలతో విసుగుచెందిన ప్రజలు గత ఎన్నికల్లో కూటమికి ఘన విజయం చేకూర్చారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంతోపాటు అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో పరిశ్రమలు, కంపెనీల ఏర్పాటుకు పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని, వీటి వల్ల లక్షలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని మంత్రి అన్నారు. జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, నియోజకవర్గాల ఇన్‌చార్జిలను ముఖ్యమంత్రి చంద్రబాబు వద్దకు ... మిగతా 8వ పేజీలో


సభలో మాట్లాడుతున్న జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొల్లు రవీంద్ర


మినీ మహానాడుకు హాజరైన నాయకులు, కార్యకర్తలు

నిధుల కేటాయింపులో వివక్ష



- ఎమ్మెల్యే బండారు ఆవేదన

నిధుల కేటాయింపులో నా నియోజకవర్గంపట్ల వివక్ష చూపుతున్నారు. మాడుగులకు తక్కువ నిధులు కేటాయించి, ఇతర నియోజకవర్గాలకు ఎక్కువ నిధులు కేటాయించడం ఏమిటి? ఈ విషయాన్ని మంత్రుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ న్యాయం జరగలేదు. అన్ని నియోజకవర్గాలకు సమానంగా నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు చెబుతుండగా, మాడుగుల విషయంలో అలా జరగడం లేదు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేయలేక ప్రజల్లోకి వెళ్లలేకపోతున్నాను. నాది అసంతృప్తి కాదు.. ప్రజల ఆవేదన. మంత్రులను మినీ మహానాడు వేదికగా మరోసారి అడుగుతున్నాను. నిధులు ఇవ్వడం వీలుకాకపోతే ఆ విషయమే చెప్పండి. నిధులు లేని కారణంగా అభివృద్ధి చేయలేకపోతున్నానని ప్రజల వద్దకు వెళ్లి చెబుతాను. కష్టాల్లో వున్న గోవాడ షుగర్ ఫ్యాక్టరీకి నిధులు ఇవ్వడంలేదు.

భోజనం బిల్లులకు మోక్షం

బకాయిలు విడుదల చేసిన ప్రభుత్వం

- ఈ ఏడాది జనవరి నుంచి ఏప్రిల్ వరకు క్లియర్
- వంట కార్మికుల వేతన బకాయిలు కూడా విడుదల
- భోజనాల బిల్లులు రూ.6.5 కోట్లు
- కార్మికుల వేతన బకాయిలు రూ.2.88 కోట్లు


పాఠశాలలో మధ్యాహ్న భోజనం వండుతున్న కార్మికులు


చోడవరం, మే 22 (ఆంధ్రజ్యోతి): **పాఠశాలల మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులకు ఊరట లభించింది. ఈ ఏడాది జనవరి నుంచి ఏప్రిల్ వరకు పెండింగ్‌లో వున్న బిల్లులు, వంట కార్మికుల వేతన బకాయిలను ప్రభుత్వం విడుదల చేసింది. మరికొద్ది రోజుల్లో నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో బిల్లుల బకాయిలను ప్రభుత్వం విడుదల చేయడం, గురువారం నుంచి ఖాతాల్లో డబ్బులు జమ అవుతుండడంతో భోజన పథకం నిర్వాహకులు, వంట కార్మికులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.**

జిల్లాలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో ప్రభుత్వం ఉచిత మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్న విషయం విదితమే. భోజన పథకం నిర్వాహకులకు ఒకటి నుంచి 5వ తరగతి వరకు ఒక్కో విద్యార్థికి రోజుకు రూ.5.53, ఆరు నుంచి పదో తరగతి వరకు ఒక్కో విద్యార్థికి రోజుకు రూ.8.45 చొప్పున ప్రభుత్వం ప్రభుత్వం చెల్లిస్తుంది. ప్రభుత్వం బియ్యం, కోడిగుడ్లు మాత్రమే సరఫరా చేస్తుంది. కూరగాయలు, పప్పుదినుసులు, వంటగ్యాస్ ఖర్చును నిర్వాహకులు భరించాలి. వంట చేసే కార్మికులకు నెలకు రూ.3 వేల చొప్పున గౌరవ వేతనం అందిస్తున్నది. ప్రతి నెలా విద్యార్థుల హాజరునుబట్టి భోజన పథకం నిర్వాహకులు సంబంధిత హెచ్ఎంల ద్వారా బిల్లులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తుంటారు. సుమారు ... మిగతా 8వ పేజీలో

రైవాడ ఆధునికీకరణకు గ్రీన్ సిగ్నల్

రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలకు కేంద్ర జలసంఘం ఆమోదం

- రూ.336 కోట్ల ప్రపంచ బ్యాంకు నిధులు
- ఎర్త్ డ్యామ్, స్లూయిస్, సబ్‌వే, స్పిల్‌వే, గేట్లు, ఇతరత్రా పనులు
- 1.67 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేసేలా కొత్త స్పిల్‌వే నిర్మాణం
- రేడియల్ గేట్ల స్థానంలో హైడ్రాలిక్ స్టెయిన్‌లెస్ స్టీల్ గేట్లు
- ఆర్థిక శాఖ నుంచి ఆమోదం రాగానే పనులు ప్రారంభం
- పుణెకు చెందిన సీడబ్ల్యూపీఆర్ఎస్ పర్యవేక్షణ


కోతకు గురైన స్పిల్‌వే ఏప్రాన్


స్లూయిస్‌ను తనిఖీ చేస్తున్న నిపుణుల బృందం (ఫైల్ ఫొటో)

(అనకాపల్లి-ఆంధ్రజ్యోతి)

జిల్లాలో సుమారు పదిహేను వేల ఎకరాలకు సాగునీరు, విశాఖకు తాగునీరు అందిస్తున్న రైవాడ జలాశయం విస్తరణ, ఆధునికీకరణ, అభివృద్ధి పనుల్లో కదలిక వచ్చింది. ప్రపంచ బ్యాంకు నిధులతో చేపట్టే ఈ పనులకు కేంద్ర జలసంఘం ఆమోదం తెలిసింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా జలవనరుల శాఖ అధికారులు రూ.336 కోట్లతో అంచనాలు రూపొందించి పంపారు.

శారదా నదిపై దేవరాపల్లి మండలం రైవాడ గ్రామానికి సమీపంలో నాలుగున్నర దశాబ్దాల క్రితం రిజర్వాయర్ నిర్మించారు. దీని నుంచి సుమారు 22 వేల ఎకరాలకు సాగునీరు అందించాలన్నది లక్ష్యం. అయితే విశాఖ నగర తాగునీటి అవసరాల కారణంగా ఇంతవరకు దాదాపు 15 వేల ఎకరాలకు మాత్రమే నీరు అందిస్తున్నారు. జీవీఎంసీకి నిరంతరాయంగా 50 క్యూసెక్కుల నీరు సరఫరా అవుతున్నది. రిజర్వాయర్ నీటి నిలువ సామర్థ్యం 3.6 టీఎంసీలు. పరివాహక ప్రాంతం ఏజెన్సీలో వుండడం, అధిక వర్షపాతం కారణంగా ఏటా ... మిగతా 8వ పేజీలో


బీటలు వారిన రైవాడ స్పిల్‌వే స్పియర్

26 నుంచి మీజిల్స్, రుబెల్లా టీకాలు

- డీఎంహెచ్‌వో ఎం. శాంతిప్రభ


శాంతిప్రభ డీఎంహెచ్‌వో

అనకాపల్లి టౌన్, మే 22 (ఆంధ్రజ్యోతి): అనకాపల్లి జిల్లాలో ఈ నెల 26 నుంచి ప్రభుత్వ ఆదేశాల మేరకు మీజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్ ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించనున్నామని డీఎం అండ్ హెచ్‌వో ఎం.శాంతిప్రభ తెలిపారు. ఈ నెల 26 నుంచి మూడు విడతలుగా జిల్లాలో ... మిగతా 8వ పేజీలో

సైబర్ మోసగాళ్ల గుట్టురట్టు

- అచ్యుతాపురం కేంద్రంగా కార్యకలాపాలు
- అమెరికన్ సిటిజన్స్ టార్గెట్
- 33 మందిని అరెస్టు చేసిన పోలీసులు



వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ తుహిన్ సిన్హా (-వార్త మెయిన్‌లో)

బాలిక అదృశ్యం కేసు సుఖాంతం

- రాజమహేంద్రవరం బాలసదన్ నుంచి తీసుకువచ్చిన పోలీసులు
- తల్లికి అప్పగించిన నర్సీపట్నం డీఎస్పీ శ్రీనివాసరావు

- 8లో

'పేట'లో త్వరలో అన్న క్యాంటీన్ ప్రారంభం

- హోం మంత్రి వంగలపూడి అనిత
- నిర్మాణ పనులకు శంకుస్థాపన

- 8లో

టీడీపీ పాయకరావుపేట నియోజకవర్గ కన్వీనర్‌గా కొప్పిశెట్టి వెంకటేశ్



నక్కపల్లి, మే 22 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ పాయకరావుపేట నియోజకవర్గ కన్వీనర్‌గా కొప్పిశెట్టి వెంకటేశ్ నియమితులయ్యారు. ప్రస్తుతం టీడీపీ నక్కపల్లి మండల అధ్యక్షుడిగా ఆయన వ్యవహరిస్తున్నారు. ఇప్పటి వరకూ 9 సార్లు పార్టీ మండల అధ్యక్షుడిగా పనిచేసి, పార్టీ కోసం విశేష సేవలందించారు. గురువారం అడ్డరోడ్డులో జరిగిన జిల్లా మినీ మహానాడులో హోం మంత్రి అనిత ఈ విషయాన్ని పార్టీ శ్రేణుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. నియోజకవర్గ కన్వీనర్‌గా సోదరుడు వెంకటేశ్‌ను నియమించేందుకు పార్టీ అధిష్ఠానం నుంచి అనుమతులు తీసుకున్నానని ఆమె చెప్పారు. ఈ సందర్భంగా కొప్పిశెట్టి వెంకటేశ్ మాట్లాడుతూ హోం మంత్రి అనిత, సీఎం చంద్రబాబు, నారా లోకేశ్, పవన్ కల్యాణ్ ఆదేశాలు, లక్ష్యాల మేరకు మరింత అంకితభావంతో పనిచేస్తానని చెప్పారు. తనకు ఈ అవకాశం ఇచ్చినందుకు హోం మంత్రికి, పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.

మామిడి పండ్ల ధర పతనం

- పడిపోయిన విక్రయాలు
- కొనుగోలుదారుల కోసం రైతుల ఎదురుచూపు
- గతవారం కంటే సగం మేరకు తగ్గిన ధర
- 25 పండ్ల క్రేట్ రూ.500లకు విక్రయం
- ఎగుమతులు లేకపోవడమే కారణమంటున్న వ్యాపారులు



ఎలమంచిలి మార్కెట్‌కు వచ్చిన మామిడి పండ్లు

ఎలమంచిలి, మే 22 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో మామిడి పండ్ల ధర పతనమైంది. గురువారం మార్కెట్‌కు మామిడి పండ్లు వచ్చినప్పటికీ కొనుగోలుదారులు రాకపోవడంతో ధర పడిపోయింది. దీని కారణం ఈ ప్రాంతం నుంచి మామిడి పండ్ల ఎగుమతి లేకపోవడమేనని రైతులు, వ్యాపారులు అంటున్నారు. గత ఏడాదితో పోల్చితే దిగుబడి ఆశాజనకంగా ఉన్నప్పటికీ ధర మాత్రం అంతంత మాత్రంగానే ఉందని వారంటున్నారు. ఈ ఏడాది మామిడి సీజన్ ఆరంభంలో పలికిన ధర గురువారం రాలేదని అంటున్నారు. ఎలమంచిలి ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని కొమ్మాయి గుండం వద్ద ప్రతి రోజూ మామిడి పండ్ల మార్కెట్ ఉదయం 5 గంటల నుంచి 9 గంటల వరకూ సాగుతుంది. ఈ మార్కెట్‌కు ఎలమంచిలి, ఎస్.రాయవరం, నక్కపల్లి మండలాలకు చెందిన రైతులు మామిడి పండ్లను తీసుకువచ్చి విక్రయిస్తుంటారు. అదేవిధంగా రైతులు మామిడిపండ్లను తీసుకురాగా కొనుగోళ్లు జరగలేదు. కొనుగోలుదారుల కోసం రైతులు నిరీక్షించారు. అడపాదడపా వచ్చిన వారు కూడా తక్కువ ధరకు కొనుగోలు చేశారు. దీంతో మామిడి పండ్ల ధర పడిపోయిందని రైతులు అంటున్నారు. గత వారం 25 పండ్లు ఉన్న క్రేట్ రూ.900లకు విక్రయించామని, గురువారం నాడు అదే క్రేట్ రూ.500లు కూడా రాలేదని వారు వాపోయారు. గతేడాది మామిడి దిగుబడి తక్కువగా ఉన్నా ఇతర రాష్ట్రాలకు ఎగుమతి అయ్యేదని.. దీంతో స్థానికంగా మంచి ధర వచ్చిందన్నారు. ఈ ఏడాది ఎగుమతులు అంతగా లేకపోవడంతో ఒక్కసారిగా ధర పతనమైందని అంటున్నారు. గురువారం నాటి మామిడి ధరను చూసి రైతులు తీవ్ర నిరాశకు గురయ్యారు.

ఘనంగా హనుమాన్ జయంతి



పాయకరావుపేట రూరల్: పెంటకోటలో ఆంజనేయస్వామిని దర్శించుకున్న చిక్కాల రామారావు, తదితరులు



మునగపాకలో ఎమ్మెల్యే విజయకుమార్‌కు జ్ఞాపికను అందజేసిన ఆలయ కమిటీ సభ్యులు



పాయకరావుపేట ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న గెడ్డం బుజ్జి తదితరులు

పాయకరావుపేట రూరల్, మే 22 (ఆంధ్రజ్యోతి): పాయకరావుపేట, ఎలమంచిలి నియోజకవర్గాల్లో గురువారం హనుమాన్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని సత్యవరం, మాసాహెబ్‌పేట, పెంటకోట, మంగవరం, శ్రీరాంపురం, కుమారపురం, రాజగోపాలపురం, కేశవరం, పెదరాంభద్రపురం, పెద్దిపాలెం గ్రామాలలో గురువారం ఆంజనేయస్వామి ని పూజలు చేశారు. ఉదయం నుంచి భక్తులు స్వామి వారిని దర్శించుకుని తమలపాకులతో ప్రత్యేక పూజలు చేశారు. పెంటకోటలో ఆంజనేయస్వామిని జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చిక్కాల రామారావు కుటుంబసభ్యులతో పూజలు నిర్వహించారు. అదేవిధంగా పెద్దిపాలెంలో అభయ ఆంజనేయస్వామిని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జగతా శ్రీనివాసరావు దర్శించుకుని పూజలు నిర్వహించారు.

మునగపాకలో..

మండలంలో పలు గ్రామాల్లో హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. మునగపాక, నాగులాపల్లితోపాటు పలు గ్రామాల్లో గురువారం వేడుకలను నిర్వహించారు. మునగపాక సంతబయల, నాగులాపల్లిలో ఆంజనేయస్వామిని ఎమ్మెల్యే విజయకుమార్ దర్శించుకున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన అన్నసమారాధనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయకుమార్‌ను ఆంజనేయస్వామి చిత్రపటాన్ని జ్ఞాపికగా అందజేసి నిర్వాహకులు మణికంఠ సత్కరించారు. అలాగే స్థానిక రిక్షా సాండ్ వద్ద ఆంజనేయస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవ విగ్రహాన్ని ఊరేగించారు.

రాంబిల్లిలో..

మండలంలోని పలు గ్రామాల్లో గురువారం హనుమాన్ జయంతిని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. జడ్ చింతువా పంచాయతీ లోవపాలెంలో టీడీపీ గ్రామ అధ్యక్షుడు చెల్లూరి ఆనంద్ ఆధ్వర్యంలో ఆంజనేయస్వామికి పూజలు చేశారు. ఈ సందర్భంగా అన్నసమారాధన నిర్వహించారు. మండలంలో వాడనర్సాపురం, పెదకలవలాపల్లి, దిమిలి, అప్పన్నపాలెం, లాలంకోడూరు, గోవిందపాలెం, కొత్తపేట, సంతపాలెం తదితర గ్రామాల్లో హనుమాన్ జయంతి సందర్భంగా ఆంజనేయస్వామి ఆలయాల్లో పూజలు చేశారు.

ఎలమంచిలిలో..

హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం పట్టణంలోని ఆంజనేయ స్వామి ఆలయాలకు భక్తులు పోటెత్తారు. ఆర్టీసీ బస్టాండ్ జంక్షన్, తులసీనగర్ ఆలయాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి పూజలు చేశారు. అభిషేకాలతోపాటు తమలపాకులతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. యర్రవరం, టిడ్కో సముదాయం, తాపీమేస్త్రీల సంఘం, పెదపల్లి, సోమలింగపాలెం, కొక్కిరాపల్లి తదితర వార్డులతో పాటు ఏటికొప్పాక, పులపర్తి, రేగుపాలెంల్లో హనుమాన్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు.

కోటవురట్లలో..

మండలంలో హనుమాన్ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని లింగాపురం, కైలాసపట్నం, పాములవాక, కే వెంకటాపురం గ్రామాల్లో ఆంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. సమరసతా సేవ ఫౌండేషన్ ప్రతినిధులు గంగబాబు, నక్క సత్యనారాయణ, ఆడారి అప్పారావు ఆధ్వర్యంలో వందిలాది మహిళలు కైలాసపట్నం నుంచి లింగాపురం వరకు ర్యాలీ నిర్వహించారు. కైలాసపట్నంలో జెడ్పీటీసీ సభ్యురాలు సిద్దాబత్తుల ఉమాదేవి ప్రత్యేక పూజలు నిర్వహించారు. టీకేపల్లిలో టీడీపీ మండల అధ్యక్షుడు పెట్ల లింగంనాయుడు ప్రత్యేక పూజలు చేశారు. చినలింగాపురంలో అన్నసమారాధన నిర్వహించారు.

నక్కపల్లిలో..

నక్కపల్లి ఆంజనేయస్వామి ఆలయం వద్ద గురువారం హనుమాన్ జయంతిని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. స్వామివారికి వేదపండితులు శ్రీపాద ప్రణవ్‌రామ్, పండుశర్మ పంచామృతాభిషేకాలు చేసి, ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారిని రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ, వైస్ ఎంపీపీ వీసం నానాజీ, ఉప సర్పంచ్ వీసం రాజు దర్శించుకుని పూజలు చేశారు. కాగిత, అమలాపురం, గొడిచెర్ల, ఉద్దండపురం, జానకయ్యపేట, వేంపాడు గ్రామాల్లో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం రాత్రి నక్కపల్లిలో ఆంజనేయస్వామి ఉత్సవమూర్తి ఊరేగింపు ఘనంగా జరిగింది. కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేశ్, ఉపమాక దేవస్థానం మాజీ ఛైర్మన్ పెంకుల రాజు, కక్కిరాల సురేశ్, బీజేపీ నాయకులు కోసూరి శ్రీను, నానాజీ, ఆలయ సేవకులు ఎన్ఎన్ శర్మ పాల్గొన్నారు.

పాయకరావుపేటలో..

పట్టణంలోని పలు ఆలయాల్లో గురువారం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాండురంగస్వామి ఆలయం, మంగవరంరోడ్డులోని సీతారామాలయం, లింగాలతోట కాలనీ, ఆర్టీసీ బస్టాండ్, చిత్రమందిర్ థియేటర్ సెంటర్, బృందావనంలోని ఆంజనేయ స్వామి ఆలయాలను ప్రత్యేకంగా అలంకరించి స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ తోట నగేశ్, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి గెడ్డం బుజ్జి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు యాళ్ల వరహాలబాబు, వైసీపీ నాయకులు దగ్గుపల్లి సాయిబాబా, జగతా శ్రీనివాస్ తదితరులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పలు ఆలయాల్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఎస్.రాయవరంలో..

మండలంలోని పలు గ్రామాల్లో గురువారం హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. దార్లపూడి, గెడ్డపాలెం, ఎస్.రాయవరం, తిమ్మాపురం తదితర గ్రామాల్లో ఉన్న అభయాంజనేయస్వామి ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. దార్లపూడి, ఎస్.రాయవరం ఆలయాల వద్ద మధ్యాహ్నం అన్నసమారాధన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పోలిశెట్టి పెద ఈశ్వరరావు, కొణతాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.



నక్కపల్లిలో ఆంజనేయస్వామికి పూజలు చేస్తున్న దృశ్యం



ఎస్.రాయవరంలో అభయాంజనేయస్వామికి పూజలు చేస్తున్న భక్తులు

రైతుల సమస్యల పరిష్కారానికి కృషి

- ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయకుమార్

రాంబిల్లి, మే 22 (ఆంధ్రజ్యోతి): రైతుల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నదని, ఇందుకు సాగునీటి సంఘాల కమిటీలు బాధ్యతగా పనిచేయాలని ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ అన్నారు. గురువారం ఆయన వెంకటాపురం జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని సాగునీటి సంఘాలు, రైతులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం సాగునీటి రంగంపై ప్రత్యేక దృష్టిసారించిందన్నారు. ఎలమంచిలి ప్రజల చిరకాల కోరిక అయిన యానాద్రి కాలువ అభివృద్ధి పనులు కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందన్నారు.

అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కూటమి ప్రభుత్వం అభివృద్ధి పనులతోపాటు, సంక్షేమ కార్యక్రమాలను కూడా చురుగ్గా నిర్వహిస్తుందన్నారు. సాగునీటి సంఘాల ప్రతినిధులతో రెండు నెలలకు ఒకసారి సమావేశమవుతానన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని సాగునీటి సంఘాల ప్రతినిధులు, రైతులు, కూటమి ప్రభుత్వ నేతలు వి.దిన్‌బాబు, పప్పల నూకన్నదొర, జనపరెడ్డి శ్రీనివాసరావు, కోటాపు వడ్డీకాసులు పాల్గొన్నారు.

టీడీపీ 'పేట' మండల, పట్టణ అధ్యక్షులుగా ప్రదీప్, వరహాలబాబు



చించెలపు ప్రదీప్



యాళ్ల వరహాలబాబు

పాయకరావుపేట, మే 22 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ మండల, పట్టణ అధ్యక్షులుగా చించెలపు ప్రదీప్(పద్దు), యాళ్ల వరహాలబాబు నియమితులయ్యారు. గురువారం అడ్డరోడ్డులో జరిగిన జిల్లా మినీ మహానాడులో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఈమేరకు ప్రకటన చేశారు. మండలంలో శ్రీరాంపురం గ్రామానికి చెందిన చించెలపు ప్రదీప్ టీడీపీలో క్రియాశీలకంగా పనిచేస్తున్న ఆయన ఇప్పటి వరకు తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడిగా పనిచేశారు. అదేవిధంగా పాయకరావుపేటకు చెందిన యాళ్ల వరహాలబాబు పంచాయతీ వార్డు సభ్యునిగా, పాండురంగస్వామి దేవస్థానం ఛైర్మన్‌గా రెండు దఫాలు పనిచేయడంతోపాటు పార్టీలో సీనియర్ నాయకుడిగా సేవలు అందిస్తున్నారు. వీరి నియామకాల పట్ల పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

టీడీపీ నక్కపల్లి మండల అధ్యక్షుడిగా గింజాల



నక్కపల్లి, మే 22 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడిగా కొత్తగా డీఎల్‌పురం మాజీ సర్పంచ్ గింజాల లక్ష్మణరావు నియమితులయ్యారు. గురువారం రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఈ విషయాన్ని జిల్లా మినీ మహానాడులో ప్రకటించారు. యాదవ సామాజిక వర్గానికి చెందిన గింజాల లక్ష్మణరావు పార్టీలో సీనియర్ నాయకుడిగా వున్నారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ మండలంలో పార్టీ పటిష్ఠతకు, స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు కోసం నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. తనకు ఈ అవకాశం కల్పించిన హోం మంత్రి అనిత, పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.



నేవీగేటు వద్ద ఆందోళన చేస్తున్న సీఐటీయూ నాయకులు

స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్టు కార్మికుల తొలగింపును నిరసిస్తూ

సీఐటీయూ నేతల ఆందోళన

రాంబిల్లి, మే 22 (ఆంధ్రజ్యోతి): స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్టు కార్మికుల తొలగింపును నిరసిస్తూ గురువారం సీఐటీయూ నాయకులు రాంబిల్లి జంక్షన్, నేవీగేటు వద్ద ఆందోళన చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు జి.దేముడునాయుడు మాట్లాడుతూ విశాఖ స్టీల్ కాంట్రాక్టు కార్మికులను తొలగించడం అన్యాయమన్నారు. తొలగించిన కార్మికులకు న్యాయం చేయకుంటే పెద్దఎత్తున ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు సీహెచ్ శివాజీ, బద్ది భాస్కరరావు, గంగరాజు, డి.కాశియ్య, భద్ర తదితరులు పాల్గొన్నారు.

అచ్యుతాపురం రూరల్‌లో..

విశాఖ ఉక్కు కాంట్రాక్టు కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని గురువారం అచ్యుతాపురం జంక్షన్‌లో సీఐటీయూ నాయకులు నిరశన చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్.రాము మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ అభివృద్ధి కోసం నిరంతరం కష్టపడి పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను తొలగించడం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు సూరంపూడి రమణ, శివకోటి, శివ, పూడి చందు, సీరా సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

పూడిమడకలో ఘనంగా గంటాలమ్మ జాతర

- అమ్మవారిని దర్శించిన ఎమ్మెల్యే సుందరపు



అమ్మవారిని దర్శించిన ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్

అచ్యుతాపురం రూరల్, మే 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పూడిమడకలో గంటాలమ్మ జాతరను గురువారం ఘనంగా నిర్వహించారు. మత్స్యకారుల ఆరాధ్య దైవమైన అమ్మవారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించి, పసుపు, కుంకుమలను నివేదించి పూజలు చేశారు. మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ జనసేన పార్టీ నేతలతో కలిసి అమ్మవారిని దర్శించి పూజలు చేశారు.

విజయ్‌కు మంత్రుల అభినందనలు



పెంటకోట విజయ్‌ను సత్కరిస్తున్న హోం మంత్రి అనిత

మునగపాక, మే 22 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పెంటకోట విజయ్‌ని రాష్ట్ర మంత్రులు అభినందించారు. గురువారం అడ్డరోడ్డులో జరిగిన జిల్లా మహానాడు వేదికపై విజయ్‌ను జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొల్లు రవీంద్ర సమక్షంలో హోం మంత్రి అనిత సత్కరించారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా అంకితభావంతో పనిచేయాలని మంత్రి అనిత సూచించారని పెంటకోట విజయ్ తెలిపారు.

వాడపాలెంలో ఘనంగా నూకాలమ్మ జాతర

రాంబిల్లి, మే 22 (ఆంధ్రజ్యోతి): రాంబిల్లి పంచాయతీ వాడపాలెంలో గురువారం నూకాలమ్మ అమ్మవారి జాతరను ఘనంగా నిర్వహించారు. అమ్మవారిని స్థానికులే కాకుండా సమీప మత్స్యకార గ్రామాలకు చెందిన వారు దర్శించుకొని పూజలు చేశారు. మొక్కులను చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో పలు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయం వద్ద ఏర్పాటు చేసిన విద్యుత్ అలంకరణ భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది.

యోగాతో ఆరోగ్యం

- మునిసిపల్ కమిషనర్ ప్రసాదరాజు



ఆసనాలు వేస్తున్న మునిసిపల్ ఉద్యోగులు

ఎలమంచిలి, మే 22 (ఆంధ్రజ్యోతి): యోగా చేయడం ద్వారా ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చునని మునిసిపల్ కమిషనర్ ప్రసాదరాజు అన్నారు. గురువారం మునిసిపల్ కార్యాలయ ఆవరణలో యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా మునిసిపల్ అధికారులు, సచివాలయ సిబ్బందికి యోగాసనాలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ నిత్య జీవితంలో ప్రశాంత జీవనం గడిపేందుకు యోగా అభ్యసనం ఎంతగానో దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో టీపీవో శ్రీలక్ష్మి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

దళితులపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

- సీపీఎం నాయకుల డిమాండ్



పోలీసులకు ఇచ్చిన వినతిపత్రాన్ని చూపిస్తున్న సీపీఎం నేత అప్పలరాజు

నక్కపల్లి, మే 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని డొంకాడ గ్రామంలో ఇటీవల దళితులపై దాడి చేసిన అగ్రవర్ణానికి చెందిన వారిని తక్షణమే అరెస్టు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.అప్పలరాజు డిమాండ్ చేశారు. గురువారం నక్కపల్లిలో బాధితులతో కలిసి విలేకర్లతో మాట్లాడారు. దళితులను కులం పేరుతో దూషించి, దాడి చేసి రెండు వారాలు కావస్తున్నా, ఇప్పటి వరకూ నిందితులను అరెస్టు చేయలేదని ఆవేదన వెలిబుచ్చారు. దాడికి పాల్పడిన వారందరినీ నాన్‌బెయిల్‌బుల్ సెక్షన్ల కింద అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. దాడికి పాల్పడేవారిని కాపాడే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. అంతకుముందు పోలీసులకు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ఎం.రాజేశ్, వీధి కన్నారావు, శివ, కుంచె రమణ, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాజు బంగారమ్మ జాతర



లింగరాజుపాలెంలో అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

ఎస్.రాయవరం, మే 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని లింగరాజుపాలెంలో ఉన్న రాజు బంగారమ్మ జాతరను గురువారం గ్రామస్థులు ఘనంగా జరుపుకున్నారు. స్థానికులతోపాటు పరిసర గ్రామాలకు చెందిన భక్తులు పెద్దఎత్తున ఆలయానికి తరలివచ్చి అమ్మవారికి పసుపు, కుంకుమలతో ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అన్నసమారాధన ఏర్పాటు చేశారు. చలివేంద్రం ఏర్పాటు చేసి భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

యోగా మాసోత్సవాలు ప్రారంభం

» మునిసిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహణ



ఆసనాలు వేస్తున్న అధికారులు, విద్యార్థులు, చిత్రంలో కౌన్సిలర్ పద్మావతి

నర్సీపట్నం, మే 22(ఆంధ్రజ్యోతి) : అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని మునిసిపాలిటీ ఆధ్వర్యంలో యోగా మాసోత్సవాలు ప్రారంభమయ్యాయి. వచ్చే నెల 21 తేదీన జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా గురువారం పట్టణంలోని శారదానగర్‌లో గల నలంద స్కూల్ ఆవరణలో మునిసిపల్ కమిషనర్ జంపా సురేంద్ర ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. 26వ వార్డు కౌన్సిలర్ చింతకాయల పద్మావతి, అధికారులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ప్రారంభానికి సిద్ధంగా కృష్ణాదేవిపేట పోలీస్ స్టేషన్ భవనం



నిర్మాణం పూర్తయిన కృష్ణాదేవిపేట మోడల్ పోలీస్ స్టేషన్ భవనం

కృష్ణాదేవిపేట, మే 22 (ఆంధ్రజ్యోతి) : గొలుగొండ మండలం కృష్ణాదేవిపేటలో నూతనంగా నిర్మించి మోడల్ పోలీస్ స్టేషన్ భవనం ప్రారంభానికి సిద్ధంగా ఉంది. ఇందు కోసం 2018లో అప్పటి టీడీపీ ప్రభుత్వ హయంలో రూ.2.5 కోట్ల పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ నిధులు మంజూరు చేశారు. ఏడేళ్ల పాటు నత్తనడకన పనులు సాగినప్పటికీ ఎట్టకేలకు పూర్తయ్యాయి. బ్రిటిష్ పాలనలో విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు దాడి చేసిన పోలీస్ స్టేషన్ ఇది. భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో దానిని తొలగించి మోడల్ పోలీస్ స్టేషన్ నిర్మాణానికి అప్పటి విశాఖ రేంజ్ డీఐజీ శ్రీకాంత్ చర్యలు చేపట్టారు. ఇన్నాళ్లు పోలీస్ సిబ్బంది ఇక్కడ సరైన సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భవన నిర్మాణం పూర్తికావడంతో ఇకపై తమకు ఆ సమస్యలు ఉండవని వారంతా భావిస్తున్నారు. ఇప్పటికే అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మార్చి నెలలో ఈ మోడల్ పోలీస్ స్టేషన్ భవనాన్ని పరిశీలించారు. జూన్ మొదటి వారంలో హోం శాఖామంత్రి వంగలపూడి అనిత, పోలీస్ ఉన్నతాధికారులు దీనిని ప్రారంభించనున్నారని అధికార వర్గాల సమాచారం.

పల్లెల్లో పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి : డీపీవో

కశింకోట, మే 22 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని తాళ్లపాలెం, బయ్యవరం గ్రామాల్లో గల సంపద కేంద్రాలను జిల్లా పంచాయతీ అధికారిణి శిరీషారాణి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె తడి, పొడి చెత్త సేకరణ, కంపోస్టు ఎరువు తయారీ తదితర అంశాలను సిబ్బంది ద్వారా తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్య పనులకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. వర్షాలు కురుస్తున్నందున అంటువ్యాధులు ప్రబలకుండా అంతా అప్రమత్తంగా ఉండాలన్నారు.

భక్తిశ్రద్ధలతో హనుమజ్జయంతి

» ఆలయాలకు పోటెత్తిన భక్తులు » నర్సీపట్నంలోని కృష్ణాపురంలో స్వామివారిని దర్శించుకున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు



బొంతువీధిలో స్వామికి అరటి పండ్లతో పూజ



కృష్ణాపురం ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న స్పీకర్ అయ్యన్న



మాకవరపాలెం మండలం పెద్దిపాలెంలో...

నర్సీపట్నం, మే 22(ఆంధ్రజ్యోతి) : హనుమజ్జయంతిని నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో గురువారం అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఇందులో భాగంగా నర్సీపట్నం మునిసిపాలిటీ 20వ వార్డు పరిధి కృష్ణాపురం లోని అభయాంజనేయస్వామిని స్పీకర్ అయ్యన్నపాత్రుడు, పద్మావతి దంపతులు, కుటుంబ సభ్యులు దర్శించుకుని పూజలు నిర్వహించారు. తొలుత పురోహితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. తెలుగు ప్రజలకు స్పీకర్ హనుమజ్జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, 25వ వార్డు కౌన్సిలర్ చింతకాయల రాజేశ్ పాల్గొన్నారు. స్థానిక బంగార్రాజు థియేటర్ రోడ్డులో ఆంజనేయస్వామి భక్తుడు కె.రాంబాబు ఆధ్వర్యంలో ఈ వేడుకను ఘనంగా నిర్వహించారు. పెద్దసంఖ్యలో పేదలకు వస్త్రదానం చేసి, అన్నసమారాధన జరిపారు. కౌన్సిలర్ చింతకాయల రాజేశ్ పాల్గొన్నారు. బొంతువీధి అభయాంజనేయ ఆలయంలో నలభై గెడల అరటి పండ్లతో స్వామి వారికి అభిషేకం చేశారు. శివపురం, ఎక్సైజ్ స్టేషన్ సమీపంలోని చాకలి వీధి, అగ్నిమాపక కేంద్రం వద్ద ఉన్న ఆంజనేయ ఆలయాల్లో పూజలు జరిపారు.

మాకవరపాలెం మండలంలో...

మాకవరపాలెం : మండలంలోని పలు గ్రామాల్లో హనుమజ్జయంతిని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మాకవరపాలెం, బూరుగుపాలెం, పెద్దిపాలెం, లచ్చన్నపాలెం, కొండల అగ్రహారం, జంగాలపల్లి, బుచ్చన్నపాలెం, ముసిడిపాలెం తదితర గ్రామాల్లోని ఆలయాల్లో స్వామికి విశేష పూజలు జరిపారు. ఈ సందర్భంగా ఆయా చోట్ల కోలాహల వాతావరణం నెలకొంది. ఆలయ కమిటీల ఆధ్వర్యంలో మధ్యాహ్నం పెద్ద ఎత్తున అన్నసమారాధన జరిపారు. గ్రామ పెద్దలు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

నాతవరం మండలంలో...

నాతవరం : హనుమజ్జయంతిని మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. నాతవరంలోని ఆలయంలో ధర్మకర్త పైల పోతురాజు జగదాంబ దంపతులు స్వామివారికి తొలిపూజ నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అలాగే ఎంబీపట్నం, వెదురుపల్లి తదితర గ్రామాల్లో ఈ వేడుకలను జరిపారు. ఆలయాల వద్ద ఏర్పాటైన తప్పెడగుళ్లు, కోలాటాలు, తదితర సాంస్కృతిక ప్రదర్శనలు భక్తులను ఆకట్టుకున్నాయి.

గొలుగొండ మండలంలో...

గొలుగొండ/ కృష్ణాదేవిపేట : మండలంలోని పలు గ్రామాల్లో హనుమజ్జయంతిని ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారి ఆలయాలకు వెళ్లి పూజలు నిర్వహించారు. పలువురు అప్పాలు, తమలపాకులను వంటి వాటిని నైవేద్యంగా సమర్పించారు. పలుచోట్ల మధ్యాహ్నం అన్నసమారాధనలు జరిపారు. కమిటీ సభ్యులతో పాటు, గ్రామ పెద్దలు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

గొలుగొండ పీహెచ్‌సీలో ఐదు కుటుంబ సంక్షేమ శస్త్ర చికిత్సలు



ఆపరేషన్లు చేయించుకున్న వారిని పరిశీలిస్తున్న వైద్యుడు

గొలుగొండ, మే 22(ఆంధ్రజ్యోతి) : ఇక్కడి పీహెచ్‌సీలో గురువారం కుటుంబ సంక్షేమ శస్త్ర చికిత్సలు నిర్వహించినట్టు వైద్యాధికారి డాక్టర్ శ్యామ్‌కుమార్ తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు నెలలో మూడవ గురువారం ఈ ఆపరేషన్లు చేస్తున్నట్టు చెప్పారు. పాతమల్లంపేట, లింగంపేట గ్రామాల నుంచి వచ్చిన ఐదుగురు బాలింతలకు ఈ ఆపరేషన్లు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి వైద్యులు లక్ష్మణరావు, చీడిగుమ్మల వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

'సమాజంలో జర్నలిస్టుల పాత్ర గొప్పది'

నాతవరం, మే 22 (ఆంధ్రజ్యోతి) : ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకు రావడంతో జర్నలిస్టుల పాత్ర ప్రశంసనీయమని తాండవ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కరక సత్యనారాయణ అన్నారు. జాప్ ఆధ్వర్యంలో గురువారం నాతవరంలో ఏర్పాటైన నర్సీపట్నం ప్రెస్‌క్లబ్ సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా మాట్లాడారు. జర్నలిస్టులు నిష్పక్షపాతంగా వార్తలను రాస్తూ ప్రజల మన్ననలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వేణుగోపాల్, మాజీ ఎంపీపీ సింగంపల్లి సన్యాసి దేముడు, జనసేన నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జి సూర్యచంద్ర, టీడీపీ నాయకుడు వెలగా వెంకటకృష్ణారావు, జాప్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.యుగంధర్‌రెడ్డి, జాప్ నర్సీపట్నం ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు రాజు, వేణు, మురళి, బి.శివ, శ్రీనివాస్, రమణ పాల్గొన్నారు.

కొంగశింగిలో ఘనంగా మరిడిమాంబ పండుగ

» ఉత్సాహభరితంగా జిల్లా స్థాయి ఎడ్లబండ్ల పరుగు పోటీలు



అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు



ఎడ్లబండ్ల పరుగు పోటీని తిలకిస్తున్న భక్తజనం

కృష్ణాదేవిపేట, మే 22 (ఆంధ్రజ్యోతి) : గొలుగొండ మండలం కొంగసింగిలో మరిడిమాంబ పండుగను గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలో రెండు మరిడిమాంబ ఆలయాలు ఉండగా, రెండు చోట్లా భక్తులు అమ్మవారికి పసుపు, కుంకుమలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. రాత్రికి మేళతాళాల నడుమ గరగల ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. సర్పంచ్ యలమంచిలి నూకతర్నం, మాజీ సర్పంచ్ చెల్లూరి సత్యనారాయణ, టీడీపీ, జనసేన నాయకులు యలమంచిలి వరహాలబాబు, రమణ, మరిడిబాబు, మణిబాబు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే, ఈ వేడుకల్లో భాగంగా నిర్వహించిన జిల్లాస్థాయి ఎడ్ల బండ్ల పరుగు పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో సాగాయి. విజేతలకు గ్రామ పెద్దల చేతులమీదుగా నిర్వాహకులు బహుమతులు అందజేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కృష్ణాదేవిపేట పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

తూటిపాలలో నిలిచిన హెల్త్ క్లినిక్ భవన నిర్మాణం

» వైసీపీ హయాంలో రూ.25 లక్షలతో పనులు ప్రారంభం
» పూర్తికాక పోవడంతో అద్దె భవనంలో సిబ్బంది అవస్థల నడుమ విధులు



అర్ధంతరంగా నిలిచిపోయిన భవన నిర్మాణం

మాకవరపాలెం, మే 22 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని తూటిపాలలో చేపట్టిన విలేజ్ హెల్త్ క్లినిక్ భవన నిర్మాణం నేటికీ అసంపూర్తిగానే మిగిలిపోయింది. వైసీపీ ప్రభుత్వ హయంలో ఉపాధి హామీ పథకం నిధులతో ఈ పనులకు శ్రీకారం చుట్టారు. సుమారు రూ. 25 లక్షల అంచనా నిధులతో 2022లో పనులను ప్రారంభించారు. భవనం కొంత వరకు నిర్మాణం జరిగిన అనంతరం అర్ధంతరంగా పనులు నిలిచిపోయాయి. దీంతో అద్దె భవనంలో విలేజ్ హెల్త్ క్లినిక్‌ను నిర్వహిస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి ఈ భవన నిర్మాణ పనులను పూర్తిచేసి విలేజ్ హెల్త్ క్లినిక్‌ను అందులోకి మార్పు చేయాలని పలువురు కోరుతున్నారు.

ప్రజా సంక్షేమానికి కట్టుబడి పాలన

» చోడవరం ఎమ్మెల్యే రాజు



పవర్‌టిల్లర్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రాజు

బుచ్చెయ్యపేట, మే 22 (ఆంధ్రజ్యోతి): ప్రజల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని చోడవరం ఎమ్మెల్యే రాజు అన్నారు. మండలంలో గురువారం విజయరామరాజుపేటలో 50శాతం సబ్సిడీతో మంజూరైన గ్రామానికి చెందిన ఏడుగురికి, మంగళాపురం గ్రామానికి చెందిన ముగ్గురికి పవర్‌టిల్లర్లు పంపిణీ చేశారు. రైతులకు రూ.2.30లక్షలు విలువైన పవర్‌టిల్లర్‌ను రూ.లక్ష సబ్సిడీ పోను రూ.1.30 లక్షలకే ప్రభుత్వం అందిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. వ్యవసాయంలో ఆధునిక సాంకేతిక పద్ధతులు యాంత్రీకరణతో అధిక దిగుబడులు సాధించవచ్చునని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, ఎంపీపీ దాకవరపు నాగేశ్వరిదేవి, మాజీ ఎంపీపీ సత్యనారాయణ, మండల టీడీపీ అధ్యక్షులు జి. కోటేశ్వరరావు, మాజీ సర్పంచ్ దొడ్డి కిషోర్, డొంకిన అప్పలనాయుడు, ఎంపీటీసీ బాలకృష్ణ, పెంటకోట ప్రసాద్ పాల్గొన్నారు.

జూన్ 13 నాటికి పూర్తిస్థాయిలో పాఠ్య పుస్తకాల పంపిణీ: డీఈవో



రావికమతంలో స్టాక్ పాయింట్‌ను తనిఖీ చేస్తున్న డీఈవో అప్పారావునాయుడు

రావికమతం, మే 22 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా జూన్ 13 నాటికి ప్రతి పాఠశాలలోని విద్యార్థులందరికీ పాఠ్య పుస్తకాల కొరత లేకుండా చర్యలు చేపడుతున్నమని డీఈవో అప్పారావు నాయుడు తెలిపారు. స్థానిక పదో తరగతి సప్లిమెంటరీ పరీక్ష కేంద్రాన్ని ఆయన గురువారం తనఖీ చేశారు. అనంతరం సర్వేపల్లి రాధా కృష్ణ విద్యార్థి మిత్ర స్టాక్ పాయింట్‌ను పరిశీంచారు. ఈ సందర్భంగా మండలానికి ఎన్ని పుస్తకాలు వచ్చాయి.. ఇంకా ఏ మేరకు అవసరమని ఎంఈవో బ్రహ్మాజీని అడిగారు. ఈ మండలంలో 72 పాఠశాలల్లో ఒకటి నుంచి పదో తరగతి వరకూ 5,139 మంది విద్యార్థులకు గాను 21,391 పాఠ్య పుస్తకాలు అవసరం కాగా, ఇంత వరకు 20, 027 పుస్తకాలు సరఫరా అయినట్టు ఎంఈవో వివరించారు. మిగిలిన పుస్తకాల కోసం మళ్లీ ఇండెంట్ పెట్టాలని సూచించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ, ముందస్తు ప్రణాళికల ద్వారా జిల్లాలో 5,13,841 పాఠ్యపుస్తకాలు అవసరంగా గుర్తించామన్నారు. 3, 96, 608 పాఠ్యపుస్తకాలను జిల్లా వ్యాప్తంగా ప్రతి మండల కేంద్ర స్టాక్ పాయింట్‌కు సరఫరా చేసినట్టు తెలిపారు. 77 శాతం సరఫరా పూర్తయిందని, మరో 1,17, 233 పాఠ్యపుస్తకాల రావాల్సి ఉందన్నారు. పాఠశాలల పునఃప్రారంభం మరునటి రోజు (జూన్ 13) నాటికి జిల్లాలో ఏ పాఠశాలలో పాఠ్య పుస్తకాల కొరత లేకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రావికమతం హెచ్‌ఎం మల్లికార్జునరావు, సీఆర్‌పీలు రామారావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా హనుమాన్ జయంతి

చోడవరం, మే 22 (ఆంధ్రజ్యోతి): హనుమాన్ జయంతి గురువారం మండలంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రాయపురాజుపేటలోని పంచముఖ ఆంజనేయ స్వామి, గోవాడ, పట్టణంలోని ఆంధ్రాబ్యాంకు రోడ్డు, తామరచెరువు వీధిల్లోని హనుమాన్ ఆలయాల్లో ఉదయం నుంచి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తామరచెరువువీధిలోని అన్నసమారాధన కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజు పాల్గొన్నారు. రాయపురాజుపేటలో గవర కార్పొరేషన్ డైరెక్టర్ గంగాధర్, సర్పంచ్ రామునాయుడు తదితరులు పాల్గొన్నారు. గోవాడలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏడువాక సత్యారావు, గోవాడ కార్మిక సంఘం నాయకుడు భాస్కరరావు పాల్గొన్నారు.



గోవాడలో పూజలు చేస్తున్న భక్తులు



రోలుగుంట ఆలయంలో..

గోవాడలో శోభాయాత్ర

హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం రాత్రి మండలంలోని గోవాడలో హనుమాన్ భక్తులు హనుమాన్ శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. హనుమంతుని విగ్రహంతో హనుమాన్ భక్తులు గ్రామంలో భారీ ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సత్యారావు, భాస్కరరావు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రావికమతంలో..

రావికమతం: రావికమతం, కొత్తకోటల్లో అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆలయాల వద్ద భజన బృందాలతో గీతాలపన నిర్వహించారు.

మాడుగులలో..

మాడుగుల రూరల్: గ్రామాల్లో గురువారం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. వీరవిల్లి అగ్రహారంలోవీరాంజనేయయూత్ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి ఘనంగా చేశారు. అన్నసమారాధన నిర్వహించారు.

రోలుగుంటలో..

రోలుగుంట: స్థానిక హనుమాన్‌ఆలయంలో పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మధ్యాహ్నం అన్నసమారాధన నిర్వహించారు.

వీరభద్రునిపేటలో వార్షికోత్సవ పూజలు

చీడికాడ: మండలంలో వీరభద్రునిపేటలో శ్రీఅభయాంజనేయస్వామి నాలుగవ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం భారీ అన్నసమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వంటాకు నర్సింహమూర్తి, మాజీ సర్పంచ్ పోతల వెంకటరమణ, టీడీపీ నాయకులు సబ్బవరపు గంగునాయుడు, పల్లి రాజుబాబు పాల్గొన్నారు.



దేవరాపల్లి: మామిడిపల్లిలో పూజలు చేస్తున్న భక్తులు



వడ్డాదిలో హనుమాన్‌ని దర్శించుకొంటున్న టీడీపీ నేత తాతయ్యబాబు

దేవరాపల్లి మండలంలో..

దేవరాపల్లి: మండలంలోని మామిడిపల్లి, పెదనందిపల్లి, ములకలాపల్లి, తిమిరాం గ్రామాల్లో హనుమాన్ జయంతి నిర్వహించారు. పెదనందిపల్లి సత్యనారాయణపురం కాలనీలో అన్న సమారాధన జరిగింది. మామిడిపల్లిలో జడ్పీటీసీ సభ్యుడు కర్రిసత్యం, సర్పంచ్ సూరినాయుడు, రాజినాయుడు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు.

వడ్డాదిలో..

బుచ్చెయ్యపేట: మండలంలో వడ్డాదిలో హనుమాన్ ఆలయంలో స్వామివారికి అర్చకులు ఎం.కృష్ణశర్మ ఆధ్వర్యంలో స్వామివారికి సింధూరం, తమలపాకులు, అప్పాలతో ఘనంగా పూజలు నిర్వహించారు. వడ్డాది జంక్షన్‌లోని ఆంజనేయస్వామి ఆలయంలో స్వామివారిని ఎమ్మెల్యే రాజు, స్టేట్ హౌసింగ్‌బోర్డు చైర్మన్ బత్తుల తాతయ్యబాబు దర్శించుకున్నారు. మధ్యాహ్నం అన్నసమారాధన నిర్వహించారు. సర్పంచ్ కోరుకొండ కామలక్ష్మి, ఉప సర్పంచ్ దాడి సూర్య నారాయణ, దొండా గిరిబాబు, నరేశ్, సన్యాసిరావు, నారాయణమూర్తి, సయ్యపురెడ్డి సత్యనారాయణ, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



గోవాడలో శోభాయాత్ర



మాడుగుల జగ్గన్నచావిడి ఆలయం వద్ద భక్తులు

ఈశ్రమ్ కార్డుల కోసం దరఖాస్తు చేయండి



కార్మికులకు దరఖాస్తులు అందిస్తున్న కార్మికశాఖ సహాయ అధికారి సత్యనారాయణ

చోడవరం, మే 22 (ఆంధ్రజ్యోతి): కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న ఈశ్రమ్ పథకం కోసం అర్హులైన కార్మికులు దరఖాస్తు చేసుకోవాలని స్థానిక కార్మికశాఖ సహాయ అధికారి పి. సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. గురువారం స్థానిక కార్మికశాఖ కార్యాలయంలో ఉపాధి కార్మికులకు ఈశ్రమ్ కార్డుల కోసం దరఖాస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ పథకం వల్ల ఎవరైనా కార్మికుడు ప్రమాదవశాత్తూ మరణిస్తే, ఆ వ్యక్తి కుటుంబానికి రూ. 2లక్షల పరిహారం అందుతుందన్నారు. అలాగే 60 ఏళ్లు దాటిన కార్మికులకు నెలకు రూ. 3వేలు పింఛను వర్తిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని గుర్తించి కార్మికులు ఈ శ్రమ్ కార్డుల కోసం దరఖాస్తు చేయాలని కోరారు.

ఘనంగా మరిమాంబ పండగ



గుమ్మాళ్లపాడులో అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

రావికమతం, మే 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గుమ్మాళ్ళపాడులోవెలసిన శ్రీ మరిమాంబ పండగ అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామ శివారు బంట్లోవ వెళ్లే రహదారిని ఆనుకొని రాతి చెరువు వద్ద ఈ అమ్మవారి ఆలయం ఉంది. మూడేళ్లకోసారి అమ్మవారి పండగను గ్రామస్థులు నిర్వహించడం ఆనవాయితీ. ఈ గ్రామ యువకులు,పెద్దలు ఉద్యోగ, వ్యాపారాల రీత్యా ఎంత దూరంలోనున్నా ఈ పండగకు తప్పని సరిగా కుటుంబ సమేతంగా వచ్చి అమ్మవారిని దర్శించుకుంటారు. తొమ్మిది రోజుల పాటు నిర్వహించిన పండగను గురువారం అనుపు మహోత్సవం సందర్భంగా గ్రామస్థులు వేకువ జాము నుంచి అమ్మవారి దర్శనానికి బారులు తీరారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ సభ్యులు భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. సాయంత్రం గ్రామంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్సవ కమిటీ, గ్రామ పెద్దలు ఏర్పాటు చేశారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

దేవరాపల్లి, మే 22 (ఆంధ్రజ్యోతి): తారువ ఫీడర్‌లో మరమ్మతులు చేపడుతున్నందున శుక్రవారం ఉదయం 9నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంత రాయం కలగ నుందని ట్రాన్స్‌కో ఏఈఈ కర్రి.శంకరరావు తెలిపారు. తెనుగుపూడి, వెంకటరాజపురం, గర్సింగి శివారు గ్రామాల విని యోగదారులు సహకరించాలని కోరారు.

ప్రమాదాల నివారణకు ఎంపీడీవో చొరవ

చోడవరం, మే 22 (ఆంధ్రజ్యోతి): బీఎన్ రోడ్డులో చోడవరం నుంచి గోవాడ వెళ్లే మార్గంలోని బల్క్ మిల్క్ కూలింగ్‌సెంటర్ వద్ద రోడ్డు పక్కన గొయ్యి ప్రమాదకరంగా మారింది. దీంతో గురువారం ఎండీవో పీ ఎస్‌జే అంజనేయులు ఆధ్వర్యంలో పంచాయతీ ఈవో నారాయణరావు గోతి వద్ద ఎర్ర జెండాలు కప్పి, ఆర్ అండ్‌బీ అధికారులకు సమాచారమందించారు. రాత్రివేళల్లో ఈ గోతిలో పడి వా హనదారులు ప్రమాదాలపాలయ్యే అవకాశం ఉండడంతో ఎంపీ డీవో స్పందించి చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు తానవరపు శ్రీను పాల్గొన్నారు.

గంజాయి కేసులో నిందితుడి అరెస్టు

చోడవరం, మే 22 (ఆంధ్రజ్యోతి): గంజాయి కేసులో పరారీలో ఉన్న నిందితుడిని గురువారం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద పోలీసులు అరెస్టు చేశారు. ఒడిశా రాష్ట్రం నందాపూర్ బ్లాక్ ప్రధానిపుట్టుకు చెందిన కిల్లో పరశురాం గంజాయి కేసులో నిందితుడు. పరారీలో ఉన్న ఇతడిని గురువారం అరెస్టు రి మాండ్‌కు తరలించినట్టు సీఐ పి. అప్పలరాజు తెలిపారు.

రెండు గ్రామాల్లో విద్యుత్ కాంతులు



విద్యుత్ సరఫరాను ప్రారంభిస్తున్న కిముడుపల్లి సర్పంచ్, ఎంపీటీసీ సభ్యుడు

పెదబయలు, మే 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కిముడుల్లి పంచాయితీ పరిధిలోని రెండు గ్రామాల్లో విద్యుత్ సౌకర్యం కల్పించారు. అరడగూడేం గ్రామం సమీపంలోని కొత్తవీధి, కిముడుపల్లి గ్రామ సమీపాన కొత్తవీధి గ్రామాలకు పరిసర పలు గ్రామాల నుంచి వలస వచ్చి గిరిజనులు ఇళ్లను నిర్మించుకున్నారు. దీంతో స్థానిక సర్పంచ్ శోభరాణి, ఎంపీటీసీ సభ్యుడు రామారావు ప్రభుత్వం వీరికి కరెంట్ లేక పడుతున్న ఇబ్బందులను దృష్టికి తీసుకువచ్చారు. దీంతో విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ఆయ గ్రామాలకు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి గురువారం విద్యుత్ సరఫరాను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, సీఎం చంద్రబాబు పాలనలో గిరి గ్రామాలు అభివృద్ధి బాటలో నడుస్తున్నాయని చెప్పారు. విద్యుత్ సౌకర్యం కల్పించడంపై ఆయా గ్రామాల గిరిజనులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కొండమ్మ, అప్పలమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకుడు తవన్న, పెసా కమిటీ అధ్యక్షుడు ఆనంద్, ట్రాన్స్‌కో సిబ్బంది శ్రీను తదితరులు పాల్గొన్నారు.

యోగాసనాలతో ఏకాగ్రత



మాట్లాడుతున్న డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చిట్టిబ్బాయి

పాడేరురూరల్, మే 22 (ఆంధ్రజ్యోతి): యోగాసనాలతో మానసిక ఉల్లాసంతో పాటు ఏకాగ్రత పెరుగుతుందని స్థానిక ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.వనుము చిట్టిబ్బాయి అన్నారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గురువారం కళాశాలలో నిర్వహించిన యోగా దినోత్సవ అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎన్ఎస్ఎస్ వలంటీర్లు దత్తత గ్రామాల్లో యోగా ప్రాముఖ్యతపై ప్రజలకు వివరించాలని సూచించారు. కళాశాలలో యోగాపై వ్యాసరచన, డిబేట్, క్విజ్ పోటీలను ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్ పి.కోటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్టు చెప్పారు. ఎన్ఎస్ఎస్‌నోడల్ ఆఫీసర్ జి.గౌరీశంకరరావు, పీవోలు డాక్టర్.జానకీరామ్,సీహెచ్.అచ్యుత్,అధ్యాపకులు జి.దామోదరరావు, ప్రసన్న, అప్పలనాయుడు, కొత్తంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

వరి విత్తనాలు సిద్ధం

ఆర్ఏఆర్ఎస్ ఏడీఆర్ డాక్టర్ ఆళ్ల అప్పలస్వామి

చింతపల్లి, మే 22 (ఆంధ్రజ్యోతి): రైతులకు మేలిజాతి వరి విత్తనాలు విక్రయానికి సిద్ధంగా ఉన్నట్టు స్థానిక ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ఏడీఆర్ ఆళ్ల అప్పలస్వామి అన్నారు. ఆర్‌జీఎల్-2537(శ్రీకాకుళం సన్నాలు) రకం నాణ్యమైన విత్తనాలు 11 టన్నులు ఉన్నాయన్నారు. ఈ విత్తనాలు 150 రోజుల్లో పంట చేతికొస్తుందన్నారు. 25కిలోల బస్తా రూ.1,075, కిలో విత్తనం రూ.43 ధరకు విక్రయిస్తున్నామన్నారు. విత్తనాల కోసం పరిశోధన స్థానం సేద్యవిభాగం శాస్త్రవేత్త బీఎస్ సందీప్ నాయక్‌ని సంప్రదించాలన్నారు. ఫోన్: 9885112564 కాల్ చేయవచ్చునన్నారు.

మాజీ ఎంపీపీకు ఘన నివాళి

కొయ్యూరు, మే 22 (ఆంధ్రజ్యోతి): దివంగత సీపీఐ జిల్లా సహాయకార్యదర్శి, మాజీ ఎంపీపీ దివంగత బడుగు రామరాజ్యం ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉంటారని సీపీఐ జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ పేర్కొన్నారు. సీపీఐ మండల కార్యదర్శి ఇరువాడ దేముడు అధ్వర్యంలో గురువారం రామరాజ్యం తొమ్మిదవ వర్ధంతిని ఆయన స్వగ్రామమైన కించెవానిపాలెంలో నిర్వహించారు. మండల కార్యదర్శి ఇర వాడ దేముడు, రైతు సంఘ నేతలు డి. కనకరాజు, నేతలు దివాణం, గోకిరి చిన్నారావు, కుటుంబీకులు రామకృష్ణ, ఎంపీపీ రమేష్‌బాబు, బీజేపీ నేతలు కృష్ణారావు, ఉమామహేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

పోలవరం నిర్వాసితుల ప్యాకేజీ అమలుకు చర్యలు

» కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

రంపచోడవరం, మే 22 (ఆంధ్రజ్యోతి): పోలవరం ప్రాజెక్ట్ ముంపు బాధితులకు నిబంధనల ప్రకారం ప్యాకేజీ అమలు చేయనున్నట్టు అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ అన్నారు. గురువారం స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో ఆయన ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం, ఎల్ఎంసీ స్పెషల్ కలెక్టర్ సరళ వందనంతో కలిసి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముంపు బాధితులకు ఆర్అండ్ఆర్ కాలనీల ఏర్పాటుకు చింతూరు డివిజన్‌లో ప్రభుత్వ, ప్రైవేట్ భూములను గుర్తించేందుకు సర్వే, రెవెన్యూ టీంలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గిరి జనులకు వ్యవసాయానికి అనువుగా ఉన్న భూములను, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ప్రైవేట్ భూములను గుర్తించాలన్నారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు అంబేద్కర్, వెంకటేశ్వర్లు, నరస య్య, తహసీల్దార్లు సీహెచ్ శ్రీనివాసరావు, కె.సూర్యనారాయణ, ఏవీ సత్యనారాయణ, డిప్యూటీ తహసీల్దార్లు తేజశ్విని, భాష, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, వీఆర్వోలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

సిరిగిందలపాడు ఆయకట్టు ప్రతిపాదనలు సమర్పించాలి

రంపచోడవరం మండలంలోని సిరిగిందలపాడు ఆయకట్టు పూడికతీత, మరమ్మతులకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం ఎంపీపీ బందం శ్రీదేవి కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే ఆయన స్పందించి ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం, డీఎఫ్‌వో రవీంద్రధామలతో కలిసి ఆయకట్టును పరిశీలించారు. ఈ ఆయకట్టు ద్వారా పందిరిమామిడి, జాగరంపల్లి గ్రామాల్లోని సుమారు 450 ఎకరాలకు సాగునీరందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంగా బొజ్జయ్య, తహసీల్దారు పి.రామకృష్ణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఐ.శ్రీనివాసరావు, సుబ్బయ్య, ఎంపీడీవో ఎస్.శ్రీనివాస్‌దొర, ఏపీడీ బి.సత్య నారాయణ, ఏఈ సాయి చందు, ఆర్ఐ నిర్మల, సీడీపీవో సంధ్యారాణి, పంచాయతీ కార్యదర్శి రమేశ్ పాల్గొన్నారు.

గిరిజన రైతుల ఆర్థికాభివృద్ధికి చర్యలు

గిరిజన రైతుల ఆర్థికాభివృద్ధి చెందేలా రైతు ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ అన్నారు. గురువారం స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో ఆయన ఐటీడీఏ పీవో కట్టా సింహాచలంతో కలిసి ఏడు మండలాల రైతు ఉత్పత్తుల సంఘం ప్రతినిధులు, వ్యవసాయ, పశుసంవర్ధకశాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. పశుసం వర్ధకశాఖ డిప్యూటీ డైరెక్టర్ షరీఫ్, ఏపీడీ డేగలయ్య, వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు సీహెచ్‌కేవీ చౌదరి, కె.సావిత్రి, ఏవో కె.లక్ష్మణ్, వెలుగు డీపీఎం పరమేశ్వరావు, ఈఈ రవికుమార్, ఎన్జీవోలు, రైతు ఉత్పత్తి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

'మన్యంలో జనసేనకు పెరిగిన ప్రజాదరణ'



జర్రెలలో జనసేనలోకి స్వాగతిస్తున్న నియోజక వర్గ ఇన్‌చార్జి గంగులయ్య

చింతపల్లి, మే 22 (ఆంధ్రజ్యోతి): మన్యంలో జనసేన పార్టీకి ప్రజాదరణ పెరుగుతుందని పార్టీ పాడేరు నియోజక వర్గం ఇన్‌చార్జి డాక్టర్ వంపూరి గంగులయ్య అన్నారు. గురువారం జర్రెల గ్రామంలో జనసేన కార్యకర్తల సమావేశం జరిగింది. ఈసందర్భంగా స్థానిక పంచాయతీ ఉప సర్పంచ్ పొత్తూరు వెంకటేష్, వార్డు సభ్యులు కొంతులంగి భగవాన్, ధర్మరాజు, గసాడి వెంకటరావు, పెసా ఉపాధ్యక్షుడు చిక్కుడు అశోక్‌తోపాటూ 50మంది గిరిజనులు వైసీపీనుంచి జనసేనలో చేరారు. ఈసందర్భంగా గంగులయ్య మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గిరిజన ప్రాంతం అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. ఈ కార్యక్రమాలకు ఆకర్షితులైన గిరిజన ప్రాంత ప్రజలు పార్టీలో చేరుతున్నారన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన అభ్యర్థులు అత్యధిక స్థానాలు సొంతం చేసుకుంటారన్నారు. జనసేన మండల అధ్యక్షుడు కొయ్యం బాలరాజు, నాయకులు పొత్తూరు విష్ణుమూర్తి, గొర్లె వీర వెంకట్, సిద్ధార్థ మార్కు పాల్గొన్నారు.

సైనికుల పోరాటం అద్భుతం



కొయ్యూరులో తిరంగా ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

కొయ్యూరు, మే 22 (ఆంధ్రజ్యోతి): ఆపరేషన్ సిందూర్ విజయవంతంలో మన దేశ సైనిక దళాలు చేసిన పోరాటం అద్భుతమైనదని బీజేపీ ట్రైకార్ డైరెక్టర్, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కూడా కృష్ణారావు, కేంద్ర కాఫీ బోర్డు సభ్యుడు ఉమామహేశ్వరావు అన్నారు. గురువారం కొయ్యూరుతో పాటు కాకరపాడు కూడలిలో బీజేపీ మండల అధ్యక్షుడు శివకుమార్ ఆధ్వర్యం తిరంగా ర్యాలీ నిర్వహించారు. జాతీయ జెండాలతో ప్రదర్శన చేశారు. అనంతరం దేశ రక్షణలో ప్రాణాలు కోల్పోయిన సైనికులకు నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో పాడేరు ఏఎంసీ చైర్‌పర్సన్ మంగతల్లి, పార్టీ మండల కార్యదర్శి పద్మరాజు, జనసేన మండల అధ్యక్షుడు లక్ష్మణ్, కొయ్యూరు, రాజేంద్రపాలెం, రేవళ్ళు బాలరాజు, సింహాచలం, వెంకటలక్ష్మి, ఓబీసీ జిల్లా మోర్చా నేత సుబ్రమణ్యం నేతలు మేడిబోయిన చిన్న అరిమెల రాజు, చంద్రరావు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

పాడేరురూరల్, మే 22 (ఆంధ్రజ్యోతి): హనుమాన్ జయంతి వేడుకలను మండలంలో గురువారం ఘనంగా నిర్వహించారు. పాడేరు పూర్ణ పుష్కల అయ్యప్పస్వామి ఆలయ ప్రాంగణంలోని హనుమాన్ ఆలయంలో ఆలయ ధర్మకర్త కొట్టగుళ్లి సుబ్బారావు, సర్పంచ్ కొట్టగుళ్లి ఉషారాణి ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు అర్చనలు, అభిషేకాలను చేపట్టారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పట్టణానికి చెందిన ధనలక్ష్మి, శంకర్, సన్యాసి అనే భక్తులు హనుమాన్ ఉత్సవ విగ్రహాన్ని ఆలయ ధర్మకర్త సుబ్బారావు అందించారు. ఆలయ ప్రతినిధులు ఆదిత్య, రాము, కొండబాబు పాల్గొన్నారు.పాతబస్టాండ్ ప్రాంగణంలోని అభయాంజనేయ స్వామి, సుండుపుట్టులోని ఆంజనేయస్వామి, నక్కలపుట్టులోని ఆంజనేయస్వామి, పాడేరు ఘాట్‌లోని రాజాపురం వద్ద పంచముఖాంజనేయస్వాయి, డి.గొందూరు, బొక్కెళ్లు, ఇరడాపల్లి, రాయిగెడ్డ, గుత్తులపుట్టు గ్రామాల్లో హనుమాన్ జయంతి చేపట్టారు. అన్నసమారాధన కార్యక్రమాలను నిర్వహించారు.

జి.మాడుగుల: మండలంలోని పలు గ్రామాల్లో గురువారం శ్రీ హనుమాన్ జయంతిని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుంచి పలు ఆంజనేయ ఆ లయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇటీవల టీటీడీ దేవస్థానం ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామి ఆలయాలను పలు గ్రామాల్లో నిర్మించారు. వీటిలో పూజా కార్య క్రమాలు చేపట్టారు.



సీలేరులో పూజల్లో మహిళలు

అనంతగిరి: మండలంలోని అరకు-విశాఖ ప్రధాన రహదాని ఆనుకుని ఉన్న లైడ వద్ద హనుమాన్ జయం తి నిర్వహించారు. ఆలయ ధర్మకర్త రా వులవలస రామచంద్రరావు ఆధ్వ ర్యంలో నారాయణ సేవ నిర్వహించారు. భక్తులు, రైల్వే ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

సీలేరులో

సీలేరు : స్థానిక ఆంజనేయస్వామి ఆలయంలో మండపం ఆవాహనాలు, తదుపరి సుగంధ ద్రవ్యాలతో పంచామృత అభిషేకం, సిం ధూర అభిషేకాలను నిర్వహించారు. మధ్యాహ్నంసమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. స్థానిక రామాలయం వద్ద ఆంజనేస్వామి విగ్రహానికి విగ్రహదాత నక్కా మాధవ ఆ ధ్వర్యంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు.

ముంచంగిపుట్టు: స్థానిక ఆలయం వద్ద హనుమాన్ జయంతిని వర్తక సంఘం ఆధ్వర్యంలోని ఘనంగా నిర్వహించారు. ముంచంగిపుట్టు, జోలాపుట్టు, దొడిపుట్టు, బొంద్రుగూడ, కిలగాడ గ్రామాల్లో భక్తులు పూజలు చేశారు.



పాడేరులో తమలపాకులతో పూజలు



జీ మాడుగులలో..



ముంచంగిపుట్టులో..

అరకు అభివృద్ధికి నిధుల కోసం వినతి



విజయవాడలో మంత్రి లోకేశ్‌ను కలిసిన విజయనగరం ఆర్టీసీ జోన్ చైర్మన్ దొన్నుదొర

అరకులోయ, మే 22 (ఆంధ్రజ్యోతి): అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖా మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేశ్‌ను కలిసి వినతిపత్రంఅందజేసినట్టు విజయనగరం జోన్ ఆర్టీసీ చైర్మన్, టీడీపీ అరకు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి సియ్యారి దొన్నుదొర తెలిపారు. గురువారం మంత్రి లోకేశ్‌ను ఆయన నివాస గృహంలో కలిసి పలు సమస్యలు వివరించినట్టు దొన్నుదొర తెలిపారు. మాడగడ సన్‌రైజ్ వ్యూ పాయింట్, ఉప్ప, తారాబు జలపాతాల అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు, ఇంజనీరింగ్ కళాశాల, బీఎడ్, డీఎడ్ కళాశాలలు, పీజీ సెంటర్‌ను మంజూరు చేయాలని కోరినట్టు చెప్పారు. నిరుద్యోగులకు ఉ ద్యోగ, ఉపాధి కల్పనకు అవసరమైన నైపుణ్య శిక్షణ కళాశాల కేటాయించాలని విన్నవించినట్టు చెప్పారు. ఈ ప్రాంత గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులు సుదూరంలో ఉన్న మైదానప్రాంతంలోని కళాశాలలో చదువుకోవ డం భారంగా మారిందని మంత్రికి తెలిపామన్నారు. అందువల్ల ఇక్కడే బీఈడీ, డీఎడ్ కళాశాలలను ఏర్పాటు చేయాలన్నారు. కాఫీ పరిశ్రమను అనకాపల్లిలో కాకుండా అల్లూరి జిల్లాలో ఏర్పాటు చేయాలని కోరినట్టు చెప్పారు.

గిరిజన వికాస్ కార్యదర్శికి జీవ వైవిధ్య రక్షక్ అవార్డు



ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌నుంచి అవార్డు అందుకుంటున్న సత్యనారాయణ

చింతపల్లి, మే 22 (ఆంధ్రజ్యోతి): గిరిజన వికాస్ స్వచ్ఛంద సేవా సంస్థ (జీవీఎస్ఎస్) వ్యవస్థాపకుడు, కార్యదర్శి నెల్లూరి సత్యనారాయణకి 2025 జీవవైవిధ్య రక్షన్ అవార్డు లభించింది. గురువారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ప్రపంచ జీవ వైవిధ్య దినోత్సవం పురస్కరించుకుని ఏపీ బయోడైవర్సిటీ బోర్డు నిర్వహించి ప్రత్యేక కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేతుల మీదుగా ఈ అవార్డుని అందుకున్నారు. సత్యనారాయణ కొంత కాలంగా చింతపల్లి, జీకేవీధి, కొయ్యూరు మండలాల్లో జీవవైవిధ్యం పరిరక్షణ, గిరిజనుల జీవనోపాధి మెరుగు, సంక్షేమం, అభివృద్ధి, వ్యవసాయంపై పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ రానున్న రోజుల్లో గిరిజన ప్రాంతంలో జీవ వైవిధ్యం పరిరక్షణ, గిరిజనుల సంక్షేమం, అభివృద్ధికి మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అవార్డు ప్రధాన కార్యక్రమంలో ఏపీ బయోడైవర్సిటీ బోర్డు చైర్మన్ ఎన్. విజయ్ కుమార్, రామకృష్ణ పాల్గొన్నారు.

సత్య సాయి ప్రేమ ప్రవాహిని రథయాత్ర



రథానికి స్వాగతం పలుకుతున్న మహిళలు

పాడేరురూరల్, మే 22 (ఆంధ్రజ్యోతి): సత్య సాయి బాబా శత జయంతి ఉత్సవాలను పురష్కరించుకొని పుట్టపర్తి నుంచి పాడేరుకు చేరుకున్న ప్రేమ ప్రవాహిని రథానికి భక్తులు గురువారం ఉదయం ఘాట్‌లోని మోదకొండమ్మవారి పాదాల వద్ద భారీ స్వాగతం పలికారు. ఈ రథం జిల్లాలోని వివిధ గ్రామాల్లో భక్తుల దర్శనార్థం 25వ తేదీ ఆదివారం వరకు పర్యటించనున్నట్టు జిల్లా సత్యసాయి సేవా సంస్థల ప్రతినిధులు తెలిపారు. తొలి రోజు మోదాపల్లి, సంగోడి, మినుములూరు, బంధపొలం, కందమామిడి, వంతాడపల్లి, తుంపాడ, గెడ్డంపుట్టు, రాములుపుట్టు, గొర్రెలగొంది, బయలువీధి, కుజ్జెలి, మోదాపుట్టు అడ్డుమండ తదితర గ్రామాల్లో పర్యటించింది. అనంతరం వాహనం రాత్రి హుకుంపేట మండలంలోని గడుగుపల్లిలో చేరుకొని అక్కడ రాత్రి బస చేశారు. సత్యసాయి సేవా సమితి ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్యలు: ఈయూ



ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్‌లో చేరిన ఎన్ఎంయూ కార్మికులు

పాడేరురూరల్, మే 22(ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ కార్మికుల ప్రధాన సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామని ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ పి.భానుమూర్తి తెలిపారు. ఈయూ పాడేరు డిపో యూనియన్ అధ్యక్షుడు హిమ అధ్యక్షతన గురువారం డిపో వద్ద కార్మికులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. ఆర్టీసీ ఉద్యోగులు దాచుకున్న రిటైర్మెంట్ బెనిఫిట్స్ స్కీం నగదును వెంటనే చెల్లించాలని, కేడర్ స్ట్రెంత్ సమస్యలు పరిష్కరించాలని, ప్రభుత్వ ఆస్పత్రుల నుంచి ఇచ్చిన సిక్‌లకు జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. జో నల్ కార్యదర్శి బానూరి కృష్ణమూర్తి మాట్లాడుతూ 1/19సర్క్యులర్ పటిష్టంగా అమలు చేయాలని, జోనల్ స్థాయిలో ఉన్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. పాడేరు డిపోకు చెందిన ఎన్ఎంయూ కార్మికులు 14 మంది ఈయూలో చేరారు. ఈ కార్యక్రమంలో జోనల్ అధ్యక్షుడు కేజే శుభాకర్, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మూర్తి, జోనల్ నాయకులు యు.తౌడయ్య, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వల్లి, చందు, డిపో సెక్రటరీ సాగిన పరమేష్, కేవీ.నాయుడు, ఎం.రాజు, జీఎం.రావు, ఎం.రవి, ఎస్.ఉషశ్రీ, ఎల్.వి.కుమారి, లక్ష్మి, సత్య, అన్నపూర్ణ, చిన్నమ్మలు పాల్గొన్నారు.



గన్నెలలో దోమలమందు పిచికారీని పరిశీలిస్తున్న డిప్యూటీ డైరెక్టర్



అనంతగిరిలో రికార్డులు పరిశీలిస్తున్న దృశ్యం

మలేరియాపై అప్రమత్తం

» మలేరియా డిప్యూటీ డైరెక్టర్ రామనాథం

» అరకు, అనంతగిరి మండలాల్లో పర్యటన

అరకులోయ, మే 22 (ఆంధ్రజ్యోతి): మన్యంలో మలేరియా కేసుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర మలేరియా డిప్యూటీ డైరెక్టర్ టి.రామనాధరావు ఆదేశించారు. మండలంలోని గన్నెల పీహెచ్‌సీ పరిధిలోని గ్రామాలలో దోమల నివారణ మందు పిచికారీ ప్రక్రియను గురువారం ఆయన పరిశీలించారు. వైద్యసిబ్బందితో కలిసి గన్నెల, హట్టగుడ పరిసర గ్రామాల్లో పర్యటించారు. గ్రామాలలో పలువురి ఇళ్ల వద్దకు దోమల నివారణ మందు చల్లారా లేదా అని ఆరా తీశారు. గన్నెల పీహెచ్‌సీని సందర్శించి మలేరియా కేసుల వివరాలను వైద్యులను, ల్యాబ్ టెక్నీషియన్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైరిస్కు గ్రామాల్లో ప్రత్యేక సర్వేలు నిర్వహించి జ్వర పీడితులకు వైద్యసేవలందించాలని ఆదేశించారు. హట్టగుడలో మలేరియా జ్వర బాధితుని ఇంటికి వెళ్లి చికిత్సపై ఆరా తీశారు. గ్రామంలో ఐఆర్ఎస్ స్ప్రే, ఏఎల్‌వో ఫాగింగ్ వంటి చర్యలను అడిగి తెలుసుకున్నారు. నమోదైన మలేరియా కేసులకు తక్షణం అవసరమైన వైద్యం అందేలా చూడాలని మలేరియా సబ్ యూనిట్ అధికారికి ఆదేశించారు. అరకు ఏరియా ఆసుపత్రికి వెళ్లి డెంగ్యూ, మలేరియా పరీక్షల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మలేరియా, డెంగ్యూ వ్యాధుల నిర్ధారణ పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్యం అందించాలని సిబ్బందిని ఆదేశంచారు. వైద్యపరీక్షల్లో నిర్లక్ష్యం వహించరాదన్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ రాముతో మాట్లాడుతూ సీరియస్ మలేరియా కేసులకు సంబంధించి ఎప్పటికప్పుడు జిల్లా యంత్రాంగానికి తెలియజేసి, పక్కాగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్య క్రమంలో గన్నెల పీహెచ్‌పీ వైద్యాధికారి జేకే నాయుడు, ఏఎంవో ఏజే సత్యనారాయణ, జిల్లా మలేరియా కన్సల్టెంట్ శ్రీనివాస్, సబ్ యూనిట్ అధికారి అప్పలస్వామి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లో అవగాహన కల్పించాలి

అనంతగిరి: మలేరియా కేసులు కేసులు తగ్గుముఖం పట్టేందుకు వైద్య సిబ్బంది గ్రామాల్లో అవగాహన కల్పించాలని డిప్యూటీ డైరెక్టర్ రామనాథ్ ఆదేశించారు. స్థానిక పీహెచ్‌సీని ఆయన గురువారం సందర్శించారు.. తొలిత మలేరియా కేసులకు సంబంధించి గత ఏడాది ఈ ఏడాది వివరాలపై రికార్డులను క్షుణంగా పరిశీలించారు.. మండలంలోని అనంతగిరి పీహెచ్‌సీ పరిధిలోని కొత్తూరు, కాశీపట్నం పంచాయతీలలో మలేరియా కేసులు నమోదైందని, ఆయా గ్రామాల్లో పరిస్థితిని పరిశీలిస్తామన్నారు. గ్రామాల్లో రెండు మలేరియా కేసులు నమోదైతే.. వెనువెంటనే సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. రోగి పరిసరాల్లోని ప్రతి ఒక్కరికీ మలేరియా పరీక్షలు నిర్వహించాలని, కేసు నమోదైన వెంటనే ఫాగింగ్‌తో పాటు పిచికారీ చేయించాలని ఆదేశించారు. మండలంలో మొదటి విడతలోని 242 గ్రామాల్లో దోమలమందు పిచికారీ చేస్తున్నట్టు మలేరియా సిబ్బంది ఆయనకు వివరించారు. ఈ కార్యక్రమంలోని జిల్లా మలేరియా అధికారి శ్రీనివాసరావు, అసిస్టెంట్ మలేరియా అధికారి సత్యనారయణ, స్థానిక వైద్యాధికారి జ్ఞానేశ్వరి, మలేరియా సబ్ యూనిట్ అధికారి బాబురావు, ఎంపీహెచ్‌ఈవో నరసింగరావు, తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రీయ సాగు పద్ధతులతో పసుపు అధిక దిగుబడి

» ఉద్యాన పరిశోధన స్థానం అధిపతి, శాస్త్రవేత్త బిందు



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న శాస్త్రవేత్త బిందు

చింతపల్లి, మే 22 (ఆంధ్రజ్యోతి): ఆదివాసీ రైతులు పసుపు సాగులో శాస్త్రీయ పద్ధతులు పాటిస్తే నాణ్యమైన అధిక దిగుబడులు సాధించవచ్చునని ఉద్యాన పరిశోధన స్థానం శాస్త్రవేత్త చెట్టి బిందు అన్నారు. గురువారం ఉద్యాన పరిశోధన స్థానంలో విజయ వాహిని చారిటబుల్ ఫౌండేషన్, టాటా ట్రస్టు సంయుక్తంగా పసుపు పంటలో మేలైన సాగు పద్ధతులపై ఆదివాసీ రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. విజయ వాహిని ఫౌండేషన్, టాటా ట్రస్టు సాంకేతిక నిపుణులు డాక్టర్ అప్పలరాజు మాట్లాడుతూ గిరిజన రైతులు పసుపు సాగులో నేటికి పురాతన పద్ధతులను పాటించడంతో అధిక ఆదాయం పొందలేకపోతున్నారన్నారు. ఆదివాసీ రైతులు రెండేళ్ల సాగు పద్ధతిని విడిచి పెట్టాలన్నారు. ఎనిమిది నెలల కాల పరిమితి కలిగిన రోమ, ప్రగతి రకాలను నాటు కోవాలన్నారు. దీంతో ఏడాదికి రెండు పంటలు పొందవచ్చునన్నారు. పసుపు పంటను ఎత్తైన మడుల్లో నాటు కోవాలన్నారు. ఈవిధంగా నాటు కోవడం వల్ల దుంపకుళ్లు తెగులును నియంత్రించుకోవచ్చునన్నారు. అలాగే దుంపలు అధికంగా ఊరుతాయన్నారు. దుంపకుళ్ల తెగులను సకాలంలో గుర్తించకపోతే పంటకు తీవ్ర నష్టం కలుగుతుందన్నారు. పసుపు పంటను సేంద్రీయ పద్ధతిలో సాగు చేసుకోవాలన్నారు. పసుపు ప్రాసెసింగ్‌లోనూ యంత్రాలను వినియోగించాలన్నారు. స్టీమ్ బాయిలర్లలో పసుపును ఉడకబెట్టుకోవాలన్నారు. పాలిషర్ సహాయంతో ప్రాసెసింగ్ చేయడం వల్ల మంచి ఛాయ వచ్చి, మార్కెట్‌లో మంచి ధర లభిస్తుందన్నారు. గిరిజన ప్రాంతంలో సుగంధ ద్రవ్య పంటల సాగుకి అనుకూలమన్నారు. అనంతరం శిక్షణ పొందిన గిరిజన రైతులకు దాల్చిన చెక్క, బిరియాని ఆకు మొక్కలను పంపిణీ చేశారు.

జీసీసీ లక్ష్యాలను అధిగమిస్తా..

» మేనేజర్ పాంగి కుమారస్వామి



బాధ్యతలు స్వీకరిస్తున్న కుమారస్వామి

ముంచంగిపుట్టు, మే 22 (ఆంధ్రజ్యోతి):జీసీసీ ద్వారా గిరిజనుకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని నూతన జీసీసీ మేనేజర్ పాంగి కుమారస్వామి అన్నారు. గతంలోని ఇక్కడ జీసీసీ మేనేజర్‌గా పనిచేసిన సింహాచలం బదిలీపై శ్రీశైలం వెళ్లారు. అయితే ప్రస్తుతం జీసీసీ గుడౌన్ సూపరింటెండెంట్ విధులు నిర్వహిస్తున్న కుమారస్వామికి ఉన్నతాధికారులు మేనేజర్‌గా బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ.. జీసీసీ లక్ష్యాలను అధిగమిస్తామన్నారు. దళారులను నమ్మి మోసపోకుండా.. జీసీసీకే అటవీ ఉత్పత్తులను విక్రయించి, గిరిజనులు ఆర్థికంగా ఎదగాలని కోరారు. జీసీసీ గొడౌన్ సూపరింటెండెంట్‌గా రామమూర్తి బాధ్యతలు స్వీకరించారు.

డుంబ్రిగుడలో 30.3 డిగ్రీల ఉష్ణోగ్రత

పాడేరు, మే 22(ఆంధ్రజ్యోతి): మన్యంలో వర్షాలు కొనసాగుతుండడంతో గరిష్ఠ ఉష్ణోగ్రతల్లో స్వల మార్పులు కన్పిస్తున్నాయి. దీంతో గురువారం పెద్దగా ఎండ ప్రభావం కన్పించలేదు. ఫలితంగా డుంబ్రిగుడలో 30.3 డిగ్రీల సెల్సియస్ గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదుకాగా పాడేరులో 30.1, హుకుంపేటలో 29.5, అరకులోయలో 28.6, జీకేవీధిలో 28.5, పెదబయలులో 28.4, చింతపల్లిలో 27.5, అనంతగిరిలో 27.0, జి.మాడుగులలో 25.5 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

ఎన్నికల హామీలు అమలు: టీడీపీ

చింతపల్లి, మే 22 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలు చైతన్యవంతులు కావాలని టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లంగి లక్ష్మణరావు అన్నారు. గురువారం లోతుగెడ్డ జంక్షన్‌లో పార్టీ ముఖ్యనాయకులతో ఆయన సమావేశమయ్యారు. కార్యక్రమంలో టీడీపీ మండల కార్యదర్శి శెట్టి నాగేశ్వరరావు, నాయకుడు కృష్ణ పాల్గొన్నారు

పల్లెల్లో పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి : డీపీవో



తాళ్లపాలెంలో సంపద కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీపీవో శిరీషారాణి

కశింకోట, మే 22 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని తాళ్లపాలెం, బయ్యవరం గ్రామాల్లో గల సంపద కేంద్రాలను జిల్లా పంచాయతీ అధికారిణి శిరీషారాణి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె తడి, పొడి చెత్త సేకరణ, కంపోస్టు ఎరువు తయారీ తదితర అంశాలను సిబ్బంది ద్వారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్య పనులకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున అంటు వ్యాధులు ప్రబలకుండా అంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆమె వెంట ఈవోపీఆర్‌డీ ఎం.వెంకటలక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు సత్యారావు, బాబూరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై విస్తృత ప్రచారం



ట్రాఫిక్ నిబంధనలను ప్రచారం చేస్తున్న పోలీసుల సిబ్బంది

అనకాపల్లి టౌన్, మే 22 (ఆంధ్రజ్యోతి) : ట్రాఫిక్ నిబంధనలపై పోలీసులు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవాల్సిన, పాటించాల్సిన జాగ్రత్తలపై నెహ్రూచౌక్‌లో ట్రాఫిక్ సీఐ ఎం.వెంకటనారాయణ ఆధ్వర్యంలో సిబ్బంది మైక్ ద్వారా ప్రచారం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే మోటార్ వెహికల్ చట్టం ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. వాహనచోదకులు మద్యం సేవించి, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదన్నారు. ద్విచక్ర వాహనచోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శేఖరం, సిబ్బంది పాల్గొన్నారు.

'స్టీల్‌ప్లాంటులో కార్మికుల తొలగింపు తగదు'



ఫార్మాసిటీలో ఆందోళన చేపడుతున్న సీఐటీయూ నాయకులు

పరవాడ, మే 22 (ఆంధ్రజ్యోతి) : విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో కాంట్రాక్ట్ కార్మికులను తొలగించే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం ఫార్మాసిటీలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ ఉక్కు పరిశ్రమను కేంద్ర ప్రభుత్వం ప్రైవేటుపరం చేయడానికి అనేక కుట్రలు చేస్తుందని ధ్వజమెత్తారు. ప్లాంట్ అభివృద్ధి కోసం నిరంతరం కష్టపడి పనిచేస్తున్న కార్మికులను తొలగించేందుకు ప్రయత్నాలు చేయడం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు నాగ అప్పారావు, రమణ, రాము, అప్పారావు, అప్పలనాయుడు, తాతబాబు తదితరులు పాల్గొన్నారు.

వెదురుపర్తిలో ఇళ్ల నిర్మాణాలు పరిశీలన



ఇళ్ల లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎంపీడీవో రవికుమార్

కశింకోట, మే 22 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని వెదురుపర్తి హౌసింగ్ కాలనీలో అర్ధంతరంగా నిలిపివేసిన ఇళ్లను త్వరితగతిన పూర్తిచేయాలని ఎంపీడీవో వి.వి.రవికుమార్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారుల వద్దకు వెళ్లి ఇళ్ల నిర్మాణాలు చేపట్టకపోవడానికి గల కారణాలను తెలుసుకున్నారు. ఏ దశలో ఇళ్ల నిర్మాణాలు నిలిచిపోయాయో పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలన్నారు. ఆయన వెంట హౌసింగ్ ఏఈ శ్రీనివాస్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ విజయ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

ఉపాధి కూలీలు పని ప్రదేశంలో జాగ్రత్తలు తీసుకోవాలి

లంకెలపాలెం, మే 22 (ఆంధ్రజ్యోతి) : పెదముషిడివాడ పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పనులు చేపడుతున్న కూలీలకు కూటమి నేత కరణం నరసింగరావు ఆర్థిక సాయంతో మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. పంచాయతీ పరిధిలో పలు ప్రాంతాల్లో పనిచేస్తున్న కూలీల వద్దకు వెళ్లి వీటిని అందజేశారు. పని ప్రదేశంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.

చినుకుపడితే ఛిద్రం

- ఇదీ అనకాపల్లి కూరగాయల మార్కెట్ దుస్థితి
- ఒక మార్గంలో ప్రదేశం పల్లంగా ఉండడంతో నిలిచిపోతున్న నీరు
- తాజా వాతావరణంతో గత మూడు రోజులుగా ఇదే పరిస్థితి
- అవస్థలు పడుతున్న వ్యాపారులు, కొనుగోలుదారులు



తాజా వర్షాలకు అధ్వానంగా ఉన్న మార్కెట్



చిన్నపాటి వర్షం పడినా మార్కెట్ లోపలికి వెళ్లే మార్గంలో దుస్థితి ఇలా...

అనకాపల్లి టౌన్, మే 22 (ఆంధ్రజ్యోతి) : చినుకు పడితే జిల్లా కేంద్రమైన అనకాపల్లి గాంధీ మార్కెట్‌లో నడుస్తున్న కూరగాయల మార్కెట్ ఛిద్రంగా మారుతోంది. ఇక్కడికి అనకాపల్లి మండలంతో పాటు పరిసర మండలాల్లోని రైతులు పండించిన కూరగాయలను తీసుకువచ్చి విక్రయిస్తుంటారు. చాలామంది చిల్లర వర్తకులు కూడా అమ్మకాలు చేపడుతుంటారు. పట్టణ నడిబొడ్డున ఉన్న ఈ మార్కెట్‌కు రైతులు తీసుకువచ్చే కూరగాయలు తాజాగా ఉంటాయన్న ఉద్దేశ్యంతో తెల్లవారుజామునే పెద్ద సంఖ్యలో విచ్చేసి కొనుగోలు చేసి వెళుతుంటారు. ఇక్కడ పూర్తిస్థాయిలో సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టినప్పటికీ పలు ప్రాంతాల్లో వర్షం పడితే ఎక్కడి నీరు అక్కడే నిలిచిపోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మార్కెట్‌కు వచ్చే ఒక మార్గంలోని ప్రదేశం పల్లంగా ఉండడంతో వర్షాలు పడితే ఆ నీరు చాలా వరకు ప్రారంభంలోనే నిలిచిపోతుంది. హోల్‌సేల్, చిల్లర వర్తకులు పాడైన కూరగాయలను మార్కెట్ ఆవరణలో పడేస్తుండడంతో దుర్వాసన వెదజల్లుతోంది.

ఆక్రమణలతో మరిన్ని అవస్థలు

విశాలవంతంగా ఉండే కూరగాయల మార్కెట్‌లో పలువురు వర్తకుల ఆక్రమణల కారణంగా రహదారి కుంచించుకుపోయింది. గతంలో ఈ మార్కెట్‌లో షెడ్ల నిర్మాణం చేపట్టారు. వీటిలో చిల్లర వర్తకులు వ్యాపారాలు సాగిస్తున్నారు. అయితే కొంతమంది చిల్లర వర్తకులు దీనికి ఆనుకొని పెద్ద పెద్ద దుకాణాలు ఏర్పాటు చేయడంతో కొనుగోలుదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. కనీసం ద్విచక్ర వాహనం కూడా లోపలకి వెళ్లడానికి వీల్లేనంతగా తూర్పు భాగంలోని కూరగాయల దుకాణాలు ఏర్పాటు చేయడం వల్ల కొనుగోలుదారులు అవస్థలు పడుతున్నారు.



మార్కెట్ రోడ్డులో ట్రాఫిక్ జామ్ (ఫైల్ ఫొటో)



ప్రధాన రోడ్డుపై విక్రయాలతో ట్రాఫిక్‌కు ఇబ్బందులు

కూరగాయల మార్కెట్‌లో ఆక్రమణల కారణంగా చాలా మంది కూరగాయల చిల్లర వర్తకులు, మామిడిపండ్ల వ్యాపారులు, పూల వ్యాపారులు మార్కెట్‌కు వచ్చే ప్రధాన రహదారిపైనే అమ్మకాలు సాగిస్తున్నారు. అలాగే డీసీఎంఎస్ స్థలానికి ఆనుకొని ఉన్న రోడ్డులో కూడా విక్రయాలు సాగుతుండడం వల్ల ప్రధాన రహదారితో పాటు ఈ రోడ్డులో కూడా తెల్లవారుజాము ఐదు గంటల నుంచి ఉదయం పదకొండు గంటల వరకు రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పలు సందర్భాల్లో దళ్లివారి వీధి జంక్షన్‌లో ట్రాఫిక్ స్తంభించిపోవడంతో నాలుగు రోడ్ల కూడలి అయిన ఈ ప్రాంతం నుంచి వాహనచోదకులు గమ్యస్థానాలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డులో విద్యా సంస్థలు, థియేటర్లు, కల్యాణ మండపాలు ఉన్నాయి. ఇటువంటి ముఖ్యమైన రహదారిలో ఉద యం వేళల్లో ట్రాఫిక్ స్తంభించిపోవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

ప్రజల నుంచి అందిన ప్రతి అర్జీకి పరిష్కారం

- ప్రజా దర్బారులో ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు



ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు

సబ్బవరం, మే 22 (ఆంధ్రజ్యోతి) : ప్రజల నుంచి అందే ప్రతి అర్జీకి పరిష్కారం చూపేందుకు కృషి చేస్తామని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు అన్నారు. ఇక్కడి జనసేన కార్యాలయంలో గురువారం అధికారులతో కలిసి ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిల్లో సమస్యలను ఆయా చోట్ల పరిష్కారమయ్యేలా చూస్తామన్నారు. ఇక్కడ పరిష్కరించలేని సమస్యలను సీఎం డ్యాష్ బోర్డుకు పంపించి పరిష్కరిస్తామని చెప్పారు. అన్నివర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి పాలన సాగుతున్నట్టు చెప్పారు. ప్రతి నెలా ఈ కార్యక్రమం జరుగుతుందని, అన్ని శాఖలకు సంబంధించి అర్జీలను సమర్పించ వచ్చునన్నారు. ఎంపీడీవో పి.పద్మజ, తహసీల్దార్ బి.చిన్నికృష్ణ, సీఐ జి.రామచంద్రరావుతో పాటు ఇతర శాఖల అధికారులు, నాయకులు ఇందలి వెంకటరమణ, సాలాపు వెంకటేశ్వరరావు, కర్రి కనకరాజు, బోకం స్వామినాయుడు, బి.పద్మ, గొర్లి కుమార్, కొల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేడు పరవాడలో...

పరవాడ : ఇక్కడి మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో శుక్రవారం ప్రజా దర్బార్ నిర్వహించనున్నట్టు రావాడ సర్పంచ్ మోటూరు సన్యాసినాయుడు తెలిపారు. ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్వహించే ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు హాజరై పరవాడ, పెదగంట్యాడ మండలాలకు చెందిన ప్రజల సమస్యలు తెలుసుకుంటారన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

సబ్బవరం, 22 (ఆంధ్రజ్యోతి) : ఇక్కడి విద్యుత్ ఫీడర్‌లో నిర్వహణ పనులు చేపట్టనున్న నేపథ్యంలో గురువారం పలు ప్రాంతాలకు సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని ఈపీడీసీఎల్ ఈఈ రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కారణంగా ఉదయం ఎనిమిది నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు సబ్బవరం సెక్షన్-2 పరిధిలోని అన్ని గ్రామాలకు విద్యుత్‌కు అంతరాయం ఏర్పడనుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

వైభవంగా మరిడిమాంబ పండుగ



పూజలందుకున్న అమ్మ

లంకెలపాలెం, మే 22 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 84వ వార్డు పరిధి సాలాపువానిపాలెం గ్రామ ప్రజల ఆరాధ్య దేవత మరిడిమాంబ పండుగ గురువారం అత్యంత ఘనంగా జరిగింది. వేకువజామున అమ్మవారికి విశేష అలంకరణలు, పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. పరిసర ప్రాంతాల నుంచి భారీగా తరలిరావడంతో ఆలయం ఆవరణలో కోలాహల వాతావరణం నెలకొంది. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారికి పసుపు, కుంకుమ, పట్టు వస్త్రాలు సమర్పించారు. సాయం త్రం అమ్మవారి ఘటాలను గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. అనంతరం ఆలయం వద్దకు తీసుకెళ్లి ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందరంగా భారీ ఎత్తున బాణాసంచా కాల్పులు నిర్వహించారు. రాత్రికి ఏర్పా టైన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో స్థానిక సాలాపు మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలి

- వైసీపీ పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకురాలు హైమావతి



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న హైమావతి

అనకాపల్లి టౌన్, మే 22 (ఆంధ్రజ్యోతి) : కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని వైసీపీ పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకురాలు శోభా హైమావతి అన్నారు. స్థానిక రింగు రోడ్డులోని పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ఈ నెలాఖరు నాటికి మండల, పట్టణ కమిటీల నియామకాలను పూర్తి చేయాలని సూచించారు. జూలై నెలాఖరులోగా గ్రామ కమిటీలు పూర్తి చేయాలన్నారు. ప్రజా సమస్యల పై నిరంతరం పోరాడాలని పిలుపునిచ్చారు. పార్టీ అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్‌కుమార్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయి నుంచి ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు మందపాటి జానకిరామరాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మాజీ ఎంపీ డాక్టర్ బీవీ సత్యవతి, ఎంపీపీ గొర్లి సూరిబాబు, రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్‌కుమార్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు సుజాత, కేఎం నాయుడు, కోరుకొండ రాఘవ, కొణతాల మురళీకృష్ణ, డాక్టర్ బొడ్డేడ లక్ష్మీనరసింహం, వేగి త్రినాథ్, మహిళా నాయకులు పాల్గొన్నారు.

'ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యకరమైన దిగుబడులు'




మొగలిపురంలో ప్రకృతి సాగుపై సిబ్బంది, రైతులు అవగాహన ర్యాలీ

సబ్బవరం, మే 22 (ఆంధ్రజ్యోతి) : ప్రకృతి వ్యవసాయం ద్వారా అధిక దిగుబడులు పొందవచ్చునని ప్రకృతి వ్యవసాయం జిల్లా శిక్షణాధికారిణి సోమలత అన్నారు. మొగలిపురంలో గురువారం ఖరీఫ్ సీజన్ కార్యాచరణ ప్రణాళిక, ప్రకృతి సాగుపై ఏర్పాటైన అవగాహన సదస్సులో మాట్లాడారు. ప్రకృతి సాగుపై రైతులు అవ గా హన పెంచుకోవాలన్నారు. దీని వలన ఖర్చు తగ్గడమే కాకుండా ఆదాయం పెరుగుతుందన్నారు. ముఖ్యంగా ఆరోగ్యకరమైన అధిక దిగుబడులు సాధించవ చ్చన్నారు. రైతులకు 12కేజీల వరి విత్తనాల బ్యాగ్ రూ.1250లకు, మరో రకం విత్త నాలు రెండు కేజీల బ్యాగ్ రూ.200లకు అందించేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. అనంతరం గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గండి అరుణ, వీఏఏ రమాదేవి, గ్రామ పెద్దలు తమరాన బంగారునాయుడు, సత్యం, అంగటి నానాజీ, గండి శ్రీరాములు, నరేశ్, రాంబాబు తదితరులతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

కొత్తూరు : ప్రకృతి వ్యవసాయంతోనే నాణ్యమైన పంటలు పండించుకోవడం సాధ్యపడుతుందని వీఏఏ మోహన్ అన్నారు. అనకాపల్లి మండలం వెంకుపాలెంలో గురువారం రైతులకు ఏర్పాటైన అవగాహన సదస్సులో మాట్లాడారు. ప్రకృతి వ్యవసాయం చేయడం ద్వారా భూసారాన్ని పెంచుకుంటూ ఎరువులు వాడకాన్ని తగ్గించుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా రైతులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రకృతి వ్యవసాయంపై మహిళలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం



అనకాపల్లి మండలం కొత్తూరులో చాక్లెట్‌లతో ఆంజనేయునికి అలంకరణ

ఏ నోట విన్నా శ్రీ ఆంజనేయం.. ప్రసన్నాంజనేయం..

- ఊరూరా.. ఘనంగా హనుమజ్జయంతి
- ఆలయాల్లో విశేష పూజలు
- పోటెత్తిన భక్తులు

అనకాపల్లి టౌన్, మే 22 (ఆంధ్రజ్యోతి) : హనుమజ్జయంతిని అనకాపల్లి, కశింకోట, పరవాడ, సబ్బవరం మండలాల్లో గురువారం అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఇందులో భాగంగా స్వామివారి ఆలయాల్లో తమలపాకులు, పూలు, అప్పాలతో అలంకరించారు. అనకాపల్లి గవరపాలెం పరమేశ్వరీ పార్కు జంక్షన్‌లోని అభయాంజనేయస్వామికి ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. నిదానందొడ్డి, తోటాడ జంక్షన్, మల్లిమణుగులవారివీధి, లక్ష్మీదేవిపేట, వన్‌వే ట్రాఫిక్ డౌన్, అంజయ్యకాలనీ, ఆర్టీసీకాంప్లెక్స్ రోడ్డులో గల ఆలయాల్లో స్వామికి ప్రత్యేక పూజలు జరిపారు. ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్డు, అంజయ్య కాలనీల్లోని వేడుకల్లో వైసీపీ అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్‌కుమార్, నాయకులు పాల్గొన్నారు.

తుమ్మపాల : ఇక్కడి లక్ష్మీదేవిపేటలో గల అభయాంజనేయ ఆలయంలో హనుమజ్జయంతి సందర్భంగా స్వామికి 108 ద్రవ్యాలు, 108 కలశాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ విగ్రహాన్ని పురవీధుల్లో ఊరేగించారు. పెద్ద సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహకులు దొడ్డి శ్రీనివాసరావు, తులసీరామ్, ఆడారి రాజు, దాడి సన్యాసిరావు, దొడ్డి శంకర్, బూడిద నాగేశ్వరరావు పాల్గొన్నారు.



చింతలపాలెంలో ఆంజనేయస్వామిని దర్శించుకుంటున్న మాజీ ఎమ్మెల్సీ బుద్ద, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద తదితరులు

కొత్తూరు : అనకాపల్లి మండలం కొత్తూరు, వీసినికాడ, కూండ్రం, కుంచంగి, తగరంపూడి తదితర గ్రామాల్లో హనుమజ్జయంతిని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి తమలపాకు, సింధూరంతో అభిషేకించారు. కొత్తూరు అండర్ బ్రిడ్జి వద్ద ఉన్న అంజనేయస్వామిని అన్ని రకాల చాక్లెట్‌లతో ప్రత్యేకంగా అలంకరించారు.

కశింకోట మండలంలో...

కశింకోట : మండలంలోని పలు గ్రామాల్లో హనుమజ్జయంతిని ఘనంగా నిర్వహించారు. కశింకోట కూడలిలో గల ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. మధ్యాహ్నం అన్నసమారాధన ఏర్పాటైంది. చింతలపాలెంలో బుదిరెడ్డి చిన్న ఆధ్వర్యంలో లక్ష తమలపాకులతో అర్చన, సహస్రనామ అష్టోత్తర పంచామృతాభిషేకాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్, గవర కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ల సురేంద్ర, టీడీపీ జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు, డీసీఎంఎస్ ఛైర్మన్ కోట్ని బాలాజీ దర్శించుకున్నారు.

పరవాడ మండలంలో...

పరవాడ/లంకెలపాలెం : మండల వ్యాప్తంగా హనుమజ్జయంతిని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేకువజాము నుంచే ఆలయాల్లో విశేష పూజలు జరిపారు. పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేసి దర్శించుకున్నారు. పరవాడ సినిమాహాల్ జంక్షన్‌లో గల పంచముఖ ఆంజనేయస్వామిని ఎంపీటీసీ సభ్యుడు పైలా శ్రీనువాసరావు, మాజీ సర్పంచ్ చుక్క రామునాయుడు, పైడిమాంబ యూత్ ప్రతినిధులు బొద్దపు అయ్యబాబు, సప్ప సతీశ్, పైలా అప్పలనాయుడు తదితరులు పూజలు చేశారు. భరణికంలో మాజీ సర్పంచ్ బొండా తాతా రావు ఆధ్వర్యంలో హనుమజ్జయంతిని జరిపారు. కలపాక, కొత్త వెన్నెలపాలెం, సాయినగర్‌కాలనీ, బొద్దపువానిపాలెం, చింతల గొర్లెవానిపాలెం, దేశపాత్రునిపాలెం, ధర్మారాయుడుపేట, కోరంగివానిపాలెం తదితర గ్రామాల్లో ఈ వేడుకలను జరిపారు. లంకెలపాలెం పరిసర ప్రాంతాల్లో హనుమజ్జయంతిని జరిపారు. గెంజిపేటలో హనుమాన్ ఆలయంలో కార్పొరేటర్లు రౌతు శ్రీనివాస్, ఇల్లపు వరలక్ష్మి తదితరులు దర్శించుకున్నారు.

సబ్బవరం మండలంలో...

సబ్బవరం : మండలంలో హనుమజ్జయంతిని ఘనంగా జరుపుకున్నారు. సబ్బవరం ఎన్టీఆర్ కూడలిలో గల భక్తాంజనేయ ఆలయంలో స్వామిని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు దర్శించుకున్నారు. జోడుగుళ్లు, మొగలిపురం, మలునాయుడుపాలెం, అంతకాపల్లి, బంగారమ్మపాలెం తదితర గ్రామాల్లో గల ఆలయాల్లో మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్, వైసీపీ నేత గండి రవికుమార్, ఇందలి వెంకటరమణ, మండల సముద్రం, కర్రి కనకరాజు తదితరులు పూజలు జరిపారు. అలాగే, రావులమ్మపాలెం అభయాంజనేయ ఆలయంలో స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీకేపీసీపీఐఆర్ మాజీ ఛైర్మన్ చొక్కాకుల వెంకటరావు ఆధ్వర్యంలో స్వామికి విశేష అర్చనలు జరిపారు. ఎంపీపీ బోకం సూర్యకుమారి ప్రారంభించారు. సర్పంచ్ సబ్బవరపు నారాయణమూర్తి, మాజీ ఎంపీటీసీ చొక్కాకుల లక్ష్మి, ఎంపీటీసీ చొక్కాకుల గోవింద, మాజీ ఎంపీపీ ఎస్.ముత్యాలనాయుడు, ఎస్.దేముడు, రొంగలి దేముడు తదితరులు పాల్గొన్నారు.

ఫీడర్ అంబులెన్స్‌లో ప్రసవం

» తల్లి, బిడ్డ క్షేమం



ఫీడర్ అంబులెన్స్‌లో శిశువుతో పాంగి గీత

జి.మాడుగుల, మే 22 (ఆంధ్రజ్యోతి): మండలంలో ఫీడర్ అంబులెన్స్‌లో ప్రసవం జరిగిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. దీనికి సంబంధించి ఫీడర్ అంబులెన్స్ ఈఎంటీ కొఠారి పోతురాజు గురువారం తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. నుర్మతి పంచాయతీ వాకపల్లి గ్రామానికి చెందిన పాంగి గీతకు బుధవారం మధ్యాహ్నం పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు ఫీడర్ అంబులెన్స్‌కు సమాచారం అందించారు. ఫీడర్ అంబులెన్స్ వాకపల్లి గ్రామానికి చేరుకొని గీతను ఆస్పత్రికి తరలించే క్రమంలో నుర్మతి సమీపంలో మార్గమధ్యంలో నొప్పులు అధికం కావడంతో అంబులెన్స్‌లోనే ఈఎంటీ ప్రసవం చేశారు. అనంతరం స్థానిక పీహెచ్‌సీకి తరలించి వైద్య సేవలు అందించారు. ప్రస్తుతం తల్లి, బిడ్డ ఆస్పత్రిలో ఆరోగ్యంగా ఉన్నట్టు ఈఎంటీ పోతురాజు తెలిపారు.

ఇంధనం పొదుపులో పాడేరు ఆర్టీసీ డిపోకు ప్రశంసా పత్రం


ఆర్టీసీ ఎండీ నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న డిపో మేనేజర్ ఉమామహేశ్వరరెడ్డి

పాడేరురూరల్, మే 22(ఆంధ్రజ్యోతి): పాడేరు ఆర్టీసీ డిపోలో ఇంధనం పొదుపు, అత్యుత్తమంగా బస్సులు నడపడంలో ప్రతిభను చూపిన డిపో మేనేజర్ టి.ఉమామహేశ్వరరెడ్డి ప్రశంసా పత్రం అందుకున్నారు. ఏపీఎస్ఆర్‌టీసీ ప్రధాన కార్యాలయం విజయవాడలో బుధవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమలరావు నుంచి ఆయన ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. పాడేరు ఆర్టీసీ డిపోనకు కేఎంపీఎల్ టార్గెట్ 4.59 ఇవ్వగా, 4.70 కేఎంపీఎల్‌ను సాధించడంతో అధికారుల నుంచి మన్ననలను పొందారు. ఉత్తమ కేఎంపీఎల్‌ను సాధించడంలో డిపోలోని డ్రైవర్లు, కండక్టర్లు, గ్యారేజ్ సూపర్‌వైజర్లు, సిబ్బంది చేసిన కృషి. సహకారమే కారణమని ఉమామహేశ్వరరెడ్డి తెలిపారు.

పాపికొండలు నేషనల్ పార్కులో ఎకో అటవీ పరిరక్షణ జోన్

» అల్లూరి జిల్లా కలెక్టర్ దినేశ్‌కుమార్

» రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయంలో అధికారులతో సమావేశం


సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ దినేశ్‌కుమార్, ఐటీడీఏ, అటవీ, వివిధ శాఖల అధికారులు

రంపచోడవరం, మే 22 (ఆంధ్రజ్యోతి): పాపి కొండలు నేషనల్ పార్కులో కేంద్ర ప్రభుత్వం, సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం ఎకో అటవీ పరిరక్షణ జోన్ ఏర్పాటు చేస్తామని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేశ్‌కుమార్ అన్నారు. గురువారం ఆయన రంపచో డవరంలోని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కార్యాల య చాంబర్‌లో చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ బీఎన్ఎన్ మూర్తి, ఐటీడీఏ పీవో కట్టా సింహా చలం, డీఎఫ్‌వో రవీంద్ర ధామ, భవిత జిల్లా స్థాయి అధికారులతో కలిసి పాపికొండలు నేష నల్ పార్కు విధి విధానాలపై సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాపికొండలు నేషనల్ పార్కు ఏర్పాటుకు సంబంధిత గ్రామాల్లో సభలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. రంపచోడవరం, దేవీపట్నం, మారేడుమిల్లి మండలాల్లోని 10 గ్రామాలు, చింతూరు డివిజన్లో 12 గ్రామాలు ఉన్నట్టు తెలిపారు. గ్రామసభలు ఏర్పాటుచేసే గ్రామాల ప్రజలకు ముందుగా నోటీసులు జారీ చేయాలన్నారు. నేషనల్ పార్కు ప్రాంతంలో ఎన్ని కుటుంబాలకు అవార్డులు మంజూరైంది.... ఇంకా ఎన్ని కుటుంబాలకు మంజూరు కావాల్సి ఉందో తెలపాలన్నారు. త్వరితగతిన గ్రామసభలు నిర్వ హించాలని డీఎఫ్‌వో పద్మను ఆదేశించారు. సమావేశంలో సబ్ డీఎఫ్‌వోలు అనూష, రాఘవ, అటవీ రేంజ్ అధికారులు ఏడుకొండలు, ఫిరోజ్, డి.కొండలరావు, ఈఈ ఐ.శ్రీనివాసరావు, ఏడీఏలు సీహెచ్‌కేవీ చౌదరి, కె.సావిత్రి, డీఈ సాయిసతీష్, డిప్యూటీ సర్వే ఆఫ్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్, ఎన్జీవో ప్రతినిధి గొర్లె అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.

2న శాయ్ ట్రైనింగ్ సెంటర్‌లో వాలీబాల్ ప్రవేశ ఎంపికలు

విశాఖపట్నం, స్పోర్ట్స్, మే 22 (ఆంధ్రజ్యోతి) : పోర్టు స్టేడియంలోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (శాయ్) ట్రైనింగ్ సెంటర్‌లో వాలీబాల్ క్రీడలో శిక్షణ పొందేందుకు జూన్ 2న బాలుర, బాలికల ప్రవేశ ఎంపికలు నిర్వహించనున్నట్టు శాయ్ సెంటర్ ఇన్‌చార్జి ఎం.సత్యనారాయణ తెలిపారు. బాలుర విభాగానికి సంబంధించి 12 నుంచి 16 ఏళ్లలోపు వారు 190 సెమీ లేదా ఆపైన ఎత్తు కలిగి జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించిన సర్టిఫికెట్ ఉండాలి. అలాగే 16 నుంచి 18 ఏళ్లలోపు వారు 190 సెమీ. లేదా ఆపైన ఎత్తు కలిగి జాతీయ బాక్సింగ్ టోర్నీలో ప్రాతినిధ్యం వహించి ఉండాలి. బాలికల విభాగానికి సంబంధించి 12 నుంచి 16 ఏళ్లలోపు వారు 170 సెమీ. లేదా ఆపైన ఎత్తు కలిగి జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించిన సర్టిఫికెట్ ఉండాలి. అలాగే 16 ఏళ్లు లేదా అంతకుమించిన బాలికలు 170 సెమీ. లేదా ఆపైన ఎత్తు కలిగి జాతీయ బాక్సింగ్ టోర్నీలో ప్రాతినిధ్యం వహించి ఉండాలి.

శిక్షణా శిబిరానికి ఎంపికైన వారికి ఆధునిక శిక్షణతో పాటు వసతి, ప్రతిరోజు రూ.300 విలువ చేసే డైట్, ఏడాదికి రూ.15 వేలు విలువ చేసే స్పోర్ట్సు కిట్, చదువు నిమిత్తం ఏడాదికి రూ.మూడు వేలు, పోటీల్లో పాల్గొనేందుకు ఏడాదికి రూ.ఐదు వేలు, మెడికల్ ఖర్చులకు ఏడాదికి రూ.వెయ్యితో పాటు రూ.ఐదు లక్షల వరకు మెడికల్ ఇన్సూరెన్స్ కల్పిస్తారని పేర్కొన్నారు. ఆసక్తి గలవారు ఆధార్ కార్డు, వయసు ధ్రువీకరణ పత్రం, ఐదు పాస్‌పోర్టు సైజు ఫొటోలు, క్రీడా ధ్రువపత్రాలు, మెడికల్ ఫిట్‌నెస్ ధ్రువీకరణ పత్రంతో హాజరు కావాలన్నారు. మరిన్ని వివరాల కోసం ఫోన్ : 94916 07748లో సంప్రదించాలని కోరారు.

తప్పిపోయిన చిన్నారిని తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు

అనకాపల్లి టౌన్, మే 22 (ఆంధ్రజ్యోతి): స్థానిక గవరపాలెం సంతోషిమాతవీధిలో తప్పిపోయిన నాలుగేళ్ల చిన్నారి పూజితను తల్లిదండ్రులకు అప్పగించామని పోలీసులు తెలిపారు. కాకర విజయ్‌కుమార్, హేమలత దంపతుల నాలుగేళ్ల కుమార్తె పూజిత గురువారం ఉదయం తప్పిపోయినట్టు తమకు సమాచారం అందిందన్నారు. దీంతో తమ సిబ్బంది నిదానందొడ్డి ప్రాంతంలో గాలించగా పూజిత రోడ్డుపై ఉండడం చూసి చిన్నారిని పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చామన్నారు. తల్లిదండ్రులకు సమాచారం అందజేసి అప్పగించినట్టు హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాసరావు తెలిపారు.

జోరుగా అనకాపల్లి రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులు

అనకాపల్లి టౌన్, మే 22 (ఆంధ్రజ్యోతి):
అనకాపల్లి పట్టణ రైల్వేస్టేషన్‌లో అభివృద్ధి పనులు జోరుగా సాగుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం అమృత్ భారత్ పథకం కింద అనకాపల్లి రైల్వేస్టేషన్‌ను అభివృద్ధి పరిచేందుకు ఎంపిక చేసి 2023లో రూ.27.3 కోట్లు నిధులు మంజూరు చేసిం ది. కొద్ది రోజుల తరువాత రైల్వే ఉన్నతాధికారులు పనులను ప్రారంభించారు. ఇప్పటికే రైల్వేస్టేషన్‌లో రెండు, మూడు ప్లాట్‌ఫారాల మధ్య పనులను వేగవంతం చేశారు. మార్బుల్ పనులు చేపట్టారు. రైల్వే స్టేషన్‌లో ఇప్పటికే రెండు కాలినడక వంతెనలు, ఒక లిఫ్ట్, ఒక ఎస్కలేటర్ అందుబాటులో ఉన్నాయి. అమృత్‌భారత్ పథకంలో భాగంగా ఒకటి, రెండు ప్లాట్‌ఫారాల మధ్య మరో కాలినడక వంతెన, ఎస్కలేటర్, లిఫ్ట్ సౌకర్యాన్ని ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు పనులు చురుగ్గా చేస్తున్నారు. రెండు, మూడు ప్లాట్‌ఫారాల మధ్య బాత్‌రూములు, వెయిటింగ్ హాల్స్ పనులు కూడా చురుగ్గా చేస్తున్నారు. కాగా ఒకటో నంబరు ప్లాట్‌ఫారానికి అతి సమీపంలో ఉన్న రైల్వే క్వార్టర్స్ స్థానంలో వాణిజ్య సముదాయాన్ని నిర్మించేందుకు రెండు రోజులు నుంచి రైల్వే ఇంజనీరింగ్ అధికారులు పనులు ప్రారంభించారు. దెబ్బతిన్న రైల్వే క్వార్టర్స్‌ను ఎక్స్‌కవేటర్ సహకారంతో తొలగించే పనులు ముమ్మరం చేశారు. తొలగించిన క్వార్టర్స్ వృథా మట్టిని త్వరితగతిన దూర ప్రాంతాలకు తరలించి వాణిజ్య భవన నిర్మాణ పనులు కూడా వేగవంతం చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు.


ఎక్స్‌కవేటర్‌తో పనులు చేస్తున్న దృశ్యం

'పేట'లో త్వరలో అన్న క్యాంటీన్ ప్రారంభం

» హోం మంత్రి వంగలపూడి అనిత

పాయకరావుపేట, మే 22 (ఆంధ్రజ్యోతి) : పేదవారికి రూ.5లకే భోజనం అందించే అన్న క్యాంటీన్ పాయకరావుపేటలో త్వరలో ప్రారంభం కానుందని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. గురువారం పట్టణంలోని అరటిగెలల మార్కెట్‌లో గతంలో నిలిచిపోయిన అన్న క్యాంటీన్ భవన నిర్మాణ పనులను రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి కొల్లు రవీంద్రతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా హోం మంత్రి మాట్లాడుతూ గతంలో 2014-19లో రాష్ట్రంలో ప్రతి మునిసిపాలిటీ, కార్పొరేషన్‌లలో పేదలందరికీ రూ.5లకే భోజనం అందించాలన్న లక్ష్యంతో అన్న క్యాంటీన్లు ఏర్పాటుచేస్తే 2019లో ఒక దుర్మార్గుడు సీఎం కుర్చీలో కూర్చున్న తరువాత రాష్ట్రంలో అన్న క్యాంటీన్లను తొలగించి, పేదవారిని రూ.5ల భోజనానికి దూరం చేశాడని విమర్శించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో అన్న క్యాంటీన్లను పునరుద్ధరించామన్నారు. పాయకరావుపేటలో 2018 తాను శంకుస్థాపన చేసి ఆగిపోయిన అన్న క్యాంటీన్ నిర్మాణానికి మళ్లీ ఇప్పుడు శంకుస్థాపన చేసి రూ.61 లక్షలతో నిర్మిస్తున్నామన్నారు. రెండు నెలల్లో పనులు పూర్తిచేసి అందుబాటులోకి తెస్తామన్నారు. అలాగే నక్కపల్లి ప్రభుత్వాస్పత్రి వద్ద అన్న క్యాంటీన్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని ఆమె తెలిపారు.


పాయకరావుపేటలో అన్న క్యాంటీన్ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న హోం మంత్రి వంగలపూడి అనిత, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర

ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ అండ్ మునిసిపల్ ఇంజనీరింగ్ శాఖ డీఈఈ కె.జానకి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబుతోపాటు టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు, మండల అధ్యక్షుడు చించెలపు ప్రదీప్, పట్టణ మాజీ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను, పట్టణ అధ్యక్షుడు యాళ్ల వరహాలబాబు, గొర్రెల రాజబాబు, కంకిపాటి వెంకటేశ్వరరావు, కొప్పిశెట్టి వెంకటేశ్, లాలం కాశీనాయుడు, దేవవరపు రాజబాబు, బొంది కాశీవిశ్వనాథం, గూటూరు శ్రీనివాసరావు, చిక్కాల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

సమగ్రశిక్ష గైడ్‌లైన్స్ మేరకు పోస్టులు భర్తీ చేయాలి

» యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొంది చినబ్బాయి

అనకాపల్లి టౌన్, మే 22 (ఆంధ్రజ్యోతి):
సమగ్ర శిక్షలో భర్తీ చేయబోయే పోస్టులను సమగ్ర శిక్ష గైడ్‌లైన్స్ ప్రకారం ఎంపిక చేయాలని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొంది చినబ్బాయి కోరారు. ఈ మేరకు గురువారం సమగ్రశిక్ష కార్యాలయంలో అదనపు పథక సమన్వయకర్త ఆర్.జయప్రకాశ్‌కు వినతిపత్రం అందజేశారు. సమగ్రశిక్ష సూచించిన సెక్టోరియల్ ఆఫీసర్, అసిస్టెంట్ సెక్టోరియల్ ఆఫీసర్, అసిస్టెంట్ మోనటరింగ్ ఆఫీసర్, ఏఎస్‌వో అండ్ జీసీడీవో తదితర పోస్టులను సమగ్రశిక్ష గైడ్‌లైన్స్ ప్రకారం పరీక్ష పెట్టి ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక చేయాలని చినబ్బాయి వినతిపత్రంలో కోరారు. అనకాపల్లి జిల్లా ఏర్పడిన తరువాత సమగ్రశిక్ష అభియాన్‌లో పేర్కొన్న పోస్టులకు తాత్కాలికంగా ఉపాధ్యాయులను నియమించారన్నారు. అయితే ఇప్పుడు ఆయా పోస్టులను భర్తీ చేయడానికి ఫారిన్ సర్వీస్ పద్ధతిలో నియమించడానికి ఇచ్చిన నోటిఫికేషన్ సంతోషకరం అయినప్పటికీ ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా ఆయా పోస్టుల్లో నియమించడానికి ఆహ్వానించిన దరఖాస్తులను పరిశీలించి పరీక్ష పెట్టి ఇంటర్వ్యూ ద్వారా నియమించాలని కోరారు. ఈ సందర్భంగా ఏపీసీ జయప్రకాష్ మాట్లాడుతూ ఖాళీ అయిన ప్రతీ పోస్టును సమగ్రశిక్ష గైడ్‌లైన్స్ ప్రకారం నింపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జీఎస్ ప్రకాశ్, మారిశెట్టి వెంకటఅప్పారావు, రేబాక రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.


సమగ్రశిక్ష అధికారికి వినతిపత్రం ఇస్తున్న చినబ్బాయి

రైవాడ ఆధునికీకరణకు గ్రీన్ సిగ్నల్

... 5వ పేజీ తరువాయి

జలాశయం పూర్తిగా నిండుతుంటుంది. అదనపు నీటిని స్పిల్‌వే ద్వారా దిగువకు విడిచిపెడుతుంటారు. భారీ వర్షాలు కురిసి జలాశయం పూర్తిగా నిండితే స్పిల్‌వే గేట్ల ద్వారా గరిష్ఠంగా 67 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేయడానికి అనుగుణంగా డిజైన్ చేశారు. అయితే 1990 మే నెలలో సంభవించిన తుఫాన్ దెబ్బకు కుంభవృష్టిగా వర్షాలు కురవడంతో రైవాడ నుంచి లక్ష క్యూసెక్కులకుపైగా నీటిని స్పిల్‌వే గేట్ల ద్వారా బయటకు విడుదల చేయాల్సి వచ్చింది. దీంతో ప్రాజెక్టు మనుగడపై ఆందోళన వ్యక్తమైంది. ఆధునికీకరణ విషయంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేయడంతో స్పిల్‌వేతోపాటు పలు కట్టడాలు బలహీనంగా మారాయి. స్పిల్‌వేకు పలుచోట్ల పగుళ్లు ఏర్పడ్డాయి. గేట్లు సరిగా పనిచేయడంలేదు. అత్యంత ప్రమాదకర స్థితిలో రైవాడ రిజర్వాయర్ ఉందని ఇంజనీరింగ్ నిపుణులు చాలా కాలం నుంచి హెచ్చరిస్తున్నారు. దీంతో ప్రాజెక్టు ఆధునీకరణకు ప్రతిపాదనలు సిద్ధం చేసిన గత వైసీపీ పాలకులు వీటిని అమలుచేయడంలో నిర్లక్ష్యాన్ని ప్రదర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత దశాబ్దాల క్రితం నిర్మించిన సాగునీటి ప్రాజెక్టుల ఆధునికీకరణ అంశంపై తెరపైకి వచ్చింది. ఈ జాబితాలో రైవాడ రిజర్వాయర్ వుంది.

ఇటీవల కేంద్ర జల సంఘం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్రంలో పలు జలశయాల అభివృద్ధి, మరమ్మతు పనుల ప్రస్తావన వచ్చింది. జిల్లాలో రైవాడ జలాశయం ఆధునికీకరణ, విస్తరణ, అభివృద్ధి పనులకు ప్రపంచ బ్యాంకు రుణం ఇచ్చేందుకు సిద్ధంగా వున్నప్పటికీ ఎందుకు వినియోగించుకోవడంలేదని రాష్ట్ర జల వనరుల శాఖ అధికారులను కేంద్ర జల సంఘం ప్రశ్నించింది. దీంతో రైవాడ జలాశయం విస్తరణ, అభివృద్ధికి సంబంధించి డీపీఆర్ తయారు చేసి పంపాలని రాష్ట్ర అధికారులు, జిల్లా జలవనరుల శాఖ ఇంజనీర్లను ఆదేశించారు. రూ.336 కోట్ల అంచనాలతో ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదిక పంపారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర జల సంఘానికి పంపడంతో అక్కడి నుంచి ఆమోదం లభించినట్టు తెలిసింది.

రూ.336 కోట్లతో ఆధునికీకరణ

రైవాడ జలాశయం ఆధునికీకరణ పనులను రూ.336 కోట్లు అవసరం అవుతాయని జలవనరుల శాఖ జిల్లా అధికారులు నివేదిక రూపొందించారు. దీనిని రాష్ట్ర ప్రభుత్వానికి పంపారు. అమరావతి నుంచి కేంద్ర జల సంఘం పరిశీలన కోసం పంపారు. ఆధునికీకరణలో భాగంగా ఎర్త్ డ్యామ్, స్లూయిస్, సబ్‌వే, స్పిల్‌వే, గేట్లు ఆధునికీకరణ, ఇతరత్రా పనులు చేస్తారు. స్పిల్‌వే గేట్ల నుంచి గరిష్ఠంగా 1.67 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేసేలా డిజైన్ చేస్తారు. నీటి ప్రాజెక్టుకు స్పిల్‌వే కీలకం. అందువల్ల బీటలు వారిన రైవాడ స్పిల్‌వేకు మరమ్మతులు చేయడంకన్నా కొత్త స్పిల్‌వే నిర్మించడం ఉత్తమమని జలవనరుల శాఖ ప్రతిపాదించింది. అయితే కాపర్ డ్యామ్ నిర్మించిన తరువాతే స్పిల్‌వే నిర్మించాలి. ఇందుకోసం ప్రస్తుత స్పిల్‌వే ఉంచాలా? తొలగించాలా? అన్నదానిపై త్వరలో నిర్ణయం తీసుకుంటారు. ప్రస్తుతం ఉన్న రేడియల్ గేట్ల స్థానంలో హైడ్రాలిక్ గేట్లు ఏర్పాటు చేస్తారు. ఇనుప గేట్లు కాకుండా స్టెయిన్‌లెస్ స్టీల్ గేట్లు పెట్టాలని ప్రపంచ బ్యాంకు నిపుణులు సూచించారు. ప్రస్తుతం 12 మీటర్ల వెడల్పు, నాలుగు మీటర్ల ఎత్తులో ఉన్న పది గేట్లకు బదులు 16 మీటర్ల వెడల్పు, ఏడు మీటర్ల ఎత్తుతో 11 గేట్లు ఏర్పాటు చేస్తారు. రైవాడ జలాశయం ఆధునికీకరణ పనులకు కేంద్ర జల సంఘం ఆమోద ముద్ర వేసినట్టు తెలిసింది. ఆర్థిక శాఖ నుంచి ఆమోదం రాగానే పనులు మొదలుపెడతారు. సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ (సీడబ్ల్యూపీఆర్ఎస్-పుణె) ఆధ్వర్యంలో పనులు జరుగుతాయి.

రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు

... 5వ పేజీ తరువాయి

తీసుకెళ్లి జిల్లాలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టే విధంగా కృషి చేస్తానని రవీంద్ర చెప్పారు.

హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ, గత వైసీపీ ప్రభుత్వం టీడీపీ అగ్ర నాయకుల నుంచి కార్యకర్తలకు వరకు ఎంతోమందిపై అక్రమ కేసులు పెట్టి వేధించిందని మండిపడ్డారు. వైసీపీ అధ్యక్షుడు జగన్ తరచూ 'సినిమా చూపిస్తాను.. సినిమా చూపిస్తాను' అని అంటున్నారని, గత ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు చూపించిన సినిమా జగన్‌కు సరిపోలేదా? అని ప్రశ్నించారు. జగన్‌కు ఒకసారి అధికారం అప్పగించి పొరపాటు చేశామని, జీవితంలో మరోసారి ఆ పొరపాటు చేయమని ప్రజలు అంటున్నారని అన్నారు. జగన్‌కు త్వరలో బ్లాక్ బస్టర్ సినిమా చూపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అనిత ఎద్దేవా చేశారు. పాయకరావుపేట నియోజకవర్గం అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. బల్క్ డ్రగ్ పార్క్, స్టీల్‌ప్లాంట్ తదితర పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయని, వీటిల్లో లక్షమందికి పైగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వుంటాయని తెలిపారు. టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని అన్నారు. మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ, నిధుల విడుదల విషయంలో తన నియోజకవర్గంపట్ల వివక్షత చూపుతున్నారని అసహనం వ్యక్తం చేశారు.

మినీ మహానాడు ఘన విజయం

ఎస్.రాయవరం మండలం అడ్డరోడ్డు వద్ద గురువారం జిల్లాస్థాయి మినీమహానాడును విజయవంతంగా నిర్వహించారు. జిల్లాలోని అన్ని గ్రామాలు, పట్టణాల నుంచి పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సభాస్థలి మొత్తం నిండిపోగా, చాలా మంది సభాప్రాంగణం వెలుపల నిల్చోవాల్సి వచ్చింది. మహిళలకు కేటాయించిన కుర్చీలన్నీ నిండిపోవడంతో పలువురు వేదిక సమీపంలోని ఖాళీ స్థలంలో కూర్చుని నేతల ప్రసంగాలను ఆలకించారు. తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు అధ్యక్షతన జరిగిన మినీ మహానాడులో ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు, మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్వరరావు, టీడీపీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జీ, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు పీలా గోవింద సత్యనారాయణ, ప్రగడ నాగేశ్వరరావు, మళ్ల సురేంద్ర, పీవీజీ కుమార్, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు, డీసీఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ, గునూరు మల్లునాయుడు, యేజెర్ల వినోద్‌రాజు, అమలకంటి అబద్ధం, కొప్పిశెట్టి వెంకటేశ్, పెదిరెడ్డి చిట్టిబాబు, ఎస్.వెంకటరాజు, గుర్రం రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

క్రైం... crime news

బాలిక అదృశ్యం కేసు సుఖాంతం

» రాజమహేంద్రవరం బాలసదన్ నుంచి తీసుకువచ్చిన పోలీసులు

» తల్లికి అప్పగించిన నర్సీపట్నం డీఎస్పీ శ్రీనివాసరావు

నర్సీపట్నం, మే 22 (ఆంధ్రజ్యోతి): హాస్టల్ నుంచి గత నెలలో అదృశ్యమైన బాలికను పోలీసులు ఎట్టకేలకు పట్టుకుని గురువారం తల్లికి అప్పగించారు. ఈ సంఘటనకు సంబంధించి డీఎస్పీ శ్రీనివాసరావు అందించిన వివరాలిలా ఉన్నాయి. ఎలమంచిలికి చెందిన చిలుకుర్తి శ్రీవర్షిణి నర్సీపట్నంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహంలో ఉంటూ, స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(తురక బడి)లో 8వ తరగతి చదువుతున్నది. అయితే బాలిక తీరుపై వసతి గృహం నిర్వాహకులు ఆమె తల్లికి ఫిర్యాదు చేశారు. దీంతో బాగా చదువుకోమని తల్లి మందలించింది. ఈ నేపథ్యంలో శ్రీవర్షిణి గత నెల 8వ తేదీ ఉదయం హాస్టల్ నుంచి పాఠశాలకు బయలుదేరి వెళ్లి, సాయంత్రం తిరిగి హాస్టల్‌కు రాలేదు. దీంతో వార్డెన్.. బాలిక తల్లికి సమాచారం ఇచ్చారు. ఆమె ఇక్కడకు వచ్చి తన కుమార్తె కనిపించడం లేదంటూ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులో భాగంగా పోలీసులు నర్సీపట్నం పాల్‌ఘాట్ సెంటర్‌లో సీసీ కెమెరా ఫుటేజీలు పరిశీలించగా శ్రీవర్షిణి స్కూల్ బ్యాగ్‌తో రోడ్డు మీద నడుకుంటూ వెళుతూ కనిపించింది. తరువాత ఆర్టీసీ కాంప్లెక్స్‌లో సీసీ కెమెరా ఫుటేజీలను పరిశీలించగా.. స్కూల్ బ్యాగ్‌తో బస్సు ఎక్కడానికి పరుగెడుతూ కనించింది. ఈ తర్వాత ఎక్కడా ఆధారాలు కనిపించలేదు. ట్రైనీ డీఎస్పీ చైతన్య ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు. బాలిక ఫొటోతో సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచారం చేశారు. బాలికను గుర్తుపట్టి తీసుకువచ్చిన వారికి రూ.25 నగదు రివార్డు ప్రకటించారు. ఈ నేపథ్యంలో శ్రీవర్షిణి రాజమహేంద్రవరంలోని బాల సదనంలో వున్నట్టు బుధవారం సమాచారం వచ్చింది. పోలీసులు అక్కడకు వెళ్లి బాలికను గురువారం నర్సీపట్నం తీసుకువచ్చారు. గత నెల 8వ తేదీన నర్సీపట్నం నుంచి బస్సులో అనకాపల్లి వెళ్లిన శ్రీవర్షిణి.. అక్కడ నుంచి రైలులో రాజమహేంద్రవరం వెళ్లిందని డీఎస్పీ చెప్పారు. రైల్వే స్టేషన్‌లో ఒంటరిగా వున్న బాలికను రైల్వే పోలీసులు గమనించి పట్టుకున్నారు. సరైన వివరాలు చెప్పకపోవడంతో ఐసీడీఎస్ అధికారులకు అప్పగించారు. వారు బాల సదన్‌లో చేర్చారు. అప్పటి నుంచి బాలిక అక్కడే వుంది. ఈ విషయం ఆలస్యంగా తెలియడంతో ట్రైనీ డీఎస్పీ చైతన్య రాజమహేంద్రవరం వెళ్లి బాలికను తీసుకొచ్చారు. అనంతరం తల్లికి అప్పగించారు. ఈ కార్యక్రమంలో సీఐ గోవిందరావు, ఎస్ఐ ఉమామహేశ్వరరావు, దర్యాప్తు బృందం పాల్గొన్నారు.

నాటిక పోటీలు ప్రారంభం


నిశ్శబ్దమా.. నీ ఖరీదెంత..? నాటికలోని ఓ సన్నివేశం

కశింకోట, మే 22 (ఆంధ్రజ్యోతి): స్థానిక గవరపేట పెదగుమ్మం వీధిలో నాలుగు రోజుల పాటు జరగనున్న తెలుగు రాష్ట్రాల నాటిక పోటీలు గురువారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాన్ని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి భీమరశెట్టి రామకృష్ణ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అశోక్ ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో గత నాలుగేళ్లుగా నాటిక ప్రదర్శనలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అశోక్ ఫ్రెండ్స్ క్లబ్ సాంస్కృతిక కళా పరిషత్ అధ్యక్షుడు బొడ్డేడ బలరామస్వామి, ప్రధాన కార్యదర్శి మారిశెట్టి వెంకట దేవినాయుడు తదితర సభ్యులు పాల్గొన్నారు.

రక్తికట్టించిన నిశ్శబ్దమా.. నీ ఖరీదెంత..? ప్రదర్శన

విశాఖపట్నం తెలుగు కళాసమితి వారు ప్రదర్శించిన నిశ్శబ్దమా.. నీ ఖరీదెంత? అనే నాటిక ప్రేక్షకులను ఆకట్టుకుంది. కట్టుబాట్లు, సంస్కృతి, సంప్రదాయాలను పక్కబెట్టి అత్తారింట్లో హద్దులు మీరి ప్రవర్తించిన ఒక కోడలి నడవడికను, ఆమెను సరైన పద్ధతిలో పెట్టడానికి తల్లిదండ్రులు, అత్తింటివారు చేసిన ప్రయత్నాలను అద్భుతంగా ప్రదర్శించారు. ఈ సందేశాత్మక నాటికకు పి.టి.మాధవ్ రచన చేయగా, చలసాని కృష్ణప్రసాద్ దర్శకత్వం వహించారు.

భోజనం బిల్లులకు మోక్షం

... 5వ పేజీ తరువాయి

నెల రోజుల వ్యవధిలోనే బిల్లులు మంజూరవుతుంటాయి. కానీ గత విద్యా సంవత్సరంలో జనవరి నుంచి ఏప్రిల్ వరకు బిల్లులు క్లియర్ కాలేదు. 9, 10 తరగతుల విద్యార్థులకు అయితే డిసెంబరు నుంచే బిల్లులు పెండింగ్‌లో వున్నాయి. 2024-25 విద్యా సంవత్సరం ముగిసే నాటికి జిల్లాలో రూ.6.5 కోట్ల భోజనం బిల్లులు, రూ.2.88 కోట్ల మేర వంట కార్మికుల గౌరవ వేతనాలు అందాల్సి వుంది. వీటి కోసం సుమారు నెల రోజుల నుంచి భోజన పథకం నిర్వాహకులు, కార్మికులు ఎదురు చూస్తున్నారు. నిధులు విడుదల చేయాలంటూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తున్నారు. దీంతో ప్రభుత్వం గురువారం నిధులు విడుదల చేసింది. దీంతో భోజన పథకం నిర్వాహకులు, వంట కార్మికులు ఊరట చెందారు.

చాలా సంతోషం



గూనూరు వరలక్ష్మి, మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు

పాఠశాలల భోజన పథకం పెండింగ్ బిల్లులు మంజూరు కావడం చాలా ఆనందంగా ఉంది. ఈ ఏడాది జనవరి నుంచి బిల్లులు చెల్లించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. అప్పులు చేసి భోజనం వండాల్సి రావడంతో వడ్డీలు పెరిగిపోతున్నాయి. దీంతో మాకు మిగిలేది ఏమీ ఉండడంలేదు. ఎట్టకేలకు విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యేలోగా బకాయిలు రావడం సంతోషంగా ఉంది.

ఆపరేషన్ సిందూర్‌తో భారత్‌కు ప్రత్యేక గుర్తింపు

... 5వ పేజీ తరువాయి

యుద్ధం చేసే సత్తా ఇప్పుడు శత్రుదేశాలకు లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బండారు సత్యనారాయణమూర్తి, కేఎస్ఎన్ఎస్ రాజు, పంచకర్ల రమేశ్‌బాబు, సుందరపు విజయ్‌కుమార్, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు పీలా గోవింద సత్యనారాయణ, బత్తుల తాతయ్యబాబు, మళ్ల సురేంద్ర, మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్వరరావు, మాజీ సైనికుల వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, ఎన్‌సీసీ క్యాడెట్లు, మాజీ సైనికులు, విద్యార్థులు,ప్రజలు పాల్గొన్నారు.

26 నుంచి మీజిల్స్, రుబేల్లా టీకాలు

... 5వ పేజీ తరువాయి

వ్యాక్సిన్ వేయించని ఐదేళ్ల లోపు పిల్లలందరికీ ఈ ప్రత్యేక కార్యక్రమం ద్వారా వేస్తామన్నారు. మొదటి విడతగా మే 26 నుంచి 31వ తేదీ వరకు, రెండో విడత జూన్ 23 నుంచి 28వ తేదీ వరకు, మూడో విడత జూలై 21 నుంచి 26వ తేదీ వరకు ప్రత్యేక వ్యాక్సిన్ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. పీహెచ్‌సీలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, విలేజ్ హెల్త్ సెంటర్‌ల్లో టీకాలు వేస్తామన్నారు. మీజిల్స్ రుబేల్లా వ్యాధి సోకిన చిన్నారులకు జ్వరంతో కూడిన నిమోనియా వ్యాధి సోకడంతో ఒంటిపై దద్దుర్లు వచ్చే ప్రమాదం ఉందన్నారు. ఈ వ్యాధి సోకిన పిల్లల్లో శారీరక ఎదుగుదల తగ్గుతుందన్నారు. అల్లూరి జిల్లాలో మీజిల్స్, రుబేల్లా ఈ మధ్యకాలంలో పిల్లలకు సోకిందని, దీనిని దృష్టిలో పెట్టుకొని వ్యాక్సిన్ వేయించని ఐదేళ్ల లోపు పిల్లలందరికీ తల్లిదండ్రులు వ్యాక్సిన్ వేయించాలని ఆమె కోరారు.

చికెన్ ధరలు

బ్యాగ్	రూ.లలో
రైతు ధర	105.00
లైవ్ ధర	125.00
విత్ స్కిన్	220.00
స్కిన్ లెస్	230.00

కోడి గుడ్లు (నెక్)

వంద గుడ్లు	రూ.లలో
విశాఖపట్నం	545
విజయనగరం	549
శ్రీకాకుళం	549